


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


'అన్నదాత'కు కేంద్రం గండి




సంపుటి : 14 సంచిక :85 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 25-03-2026 పేజీలు :12 వెల :03/-


# విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గించండి

**రుణాలు తీర్చడం కోసం కార్యచరణ**

**సమీక్షలో సిఎం చంద్రబాబు**



అమరావతి బ్యూరో : విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించడంపై అధికారులు దష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ దిశగా చర్యలను మరింత ముమ్మరం చేయాలన్నారు. విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్ కు రూ.4కు తగ్గించటంతో పాటు ప్రజలపై భారం వేయకుండా విద్యుత్ సంస్థల రుణాలు తీర్చేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన విద్యుత్ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఈ మేరకు కీలక సూచనలు చేశారు. నూతన టెక్నాలజీని, ఇన్నోవేషన్లను వినియోగించుకుని విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని సిఎం చెప్పారు. విద్యుత్ సంస్థల సమర్థ నిర్వహణతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.339 కోట్ల మేర ఆదా చేశామని, ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను తెచ్చామని, దీని ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఎనర్జీ ఆడిటింగ్ అనే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే దేశంలో తొలిసారిగా చేపట్టామని, ఇప్పుడు విద్యుత్ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎనర్జీ రంగం గేమ్ ఛేంజర్ కానుందని చెప్పారు.

# వైసిపి వల్లే ఆర్‌డిటికి అనుమతులు : జగన్



అమరావతి బ్యూరో : వైసిపి ప్రజా సంఘాల ఆధ్వర్యాన ప్రజలు ఉద్యమం చేయబట్టే ఆర్‌డిటికి అనుమతి వచ్చిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ పేర్కొన్నారు. దీనికి ప్రధాని మోడీ, అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, పర్యావరణం, సామాజికాభివృద్ధిలో ఆర్‌డిటి సేవలు కొనసాగించడం ద్వారా పేదల అభ్యున్నతికి ఈ అనుమతులు మేలు చేస్తాయని తెలిపారు. అయితే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడటం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు. నిజంగా ఆయన కృషి చేసి ఉంటే 2025 ఏప్రిల్ 21న నిలిచిపోయిన అనుమతుల రెన్యువల్‌కు ఏడాదికాలం ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. పోస్టుకార్డుల ఉద్యమం చేశాం : సాకే శైలజానాథ్ ఆర్‌డిటికి అనుమతులు ఇవ్వాలని రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో వైసిపి ఆధ్వర్యాన పెద్దయెత్తున ఆందోళనలు చేపట్టామని మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎంపి తలారి రంగయ్య తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. బైక్‌ర్యాలీలు, నిరసనలు, పోస్టుకార్డుల ఉద్యమంతో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అనుమతులు తేవడానికి ఏడాది కాలం ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. ఎంపిలతో కలిసి ఈ నెల 16న ఆర్‌డిటిపై కేంద్రమంత్రి అమిత్‌షాకు వినతిపత్రం ఇచ్చామని, దీనివల్ల ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించారని వారు తెలిపారు.

# ఎసి ధరలకు పశ్చిమాసియా సెగ




హైదరాబాద్ : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధాల వల్ల ఎసి ధరలు పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. సరఫరా తగ్గడం, ముడి సరుకుల ధరలు పెరగడంతో వచ్చే కొద్ది రోజుల్లోనే వినియోగదారులపై భారం పడొచ్చని భావిస్తున్నారు. ప్రముఖ ఎసి ఉత్పత్తుల కంపెనీ బ్లూ స్టార్ నివాస, వాణిజ్య కూలింగ్ విభాగాలలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైదరాబాద్‌లో బ్లూస్టార్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ గిరీష్ హింగోరని, ఆ గ్రూప్ ప్రెసిడెంట్ మోహిత్ సుద్ ఆ కంపెనీ ప్రీమియం శ్రేణీ ఐకోనియా ఉత్పత్తులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఇప్పుడు 125 రకాల రూమ్ ఎయిర్ కండీషనర్ మోడళ్లు ఉన్నాయన్నారు. ఇందులో వినియోగదారుల అవసరాలకు, వివిధ రకాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ఫ్లాగ్‌షిప్ ప్రీమియం శ్రేణి ఐకోనియా కూడా ఉందన్నారు. ప్రస్తుతం 1.4 కోట్ల యూనిట్లుగా ఉన్న ఎసి మార్కెట్.. 2030 నాటికి 3 కోట్ల యూనిట్లకు విస్తరిస్తుందని అంచనా వేశారు.

# ప్రధానమంత్రి మోదీకి ట్రంప్ ఫోన్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు.

# వచ్చే ఏడాది ఎల్ఐసీ ఎఫ్‌పీఓ




న్యూఢిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరంలో మలి విడత పబ్లిక్ ఆఫరింగ్ (ఎఫ్‌పీఓ) ద్వారా ఎల్ఐసీలో తన వాటాను కేంద్ర ప్రభుత్వం మరింత తగ్గించుకోనుందని ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం నాగరాజు సోమవారం తెలిపారు. ప్రస్తుతం ఎల్ఐసీలో కేంద్రరూ 96.5 వాటా కలిగి ఉంది. 2022 మే నెలలో కేంద్రం కంపెనీలోను? 3.5 వాటాను ఐపీఓ ద్వారా విక్రయించింది. తద్వారా సర్కారు ఖజానాకు రూ.21,000 కోట్ల ఆదాయం సమకూరింది. 2027 మే నాటికి ప్రభుత్వ రంగ కంపెనీల్లో పబ్లిక్ షేర్‌హోల్డర్ల వాటా కనీసం 10 శాతానికి పెరగాలన్న సెబీ నిబంధన ప్రకారంగా.. కేంద్రం ఎల్ఐసీలో మరుఖ 6.5 వాటా విక్రయించాల్సి ఉంటుంది. దేశంలో అతిపెద్ద బీమా కంపెనీ అయిన ఎల్ఐసీ.. షేరు బీఎవీసఈలో సోమవారం రూ.804 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ (క్యాపిటలైజేషన్) రూ.5.08 లక్షల కోట్లుగా ఉంది.

# సౌర విద్యుత్‌తో ఎంతో మేలు



సౌర విద్యుత్‌తో ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ప్రధానమంత్రి సూ ర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్‌కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ప్రధానమంత్రి సూ ర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా గృహ వి ద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్‌పై సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొంద వచ్చన్నారు. దేశ వ్యాప్తంగా కోటి కుటుంబాలకు లబ్ది చేకూర్చడమే ల క్ష్యంగా పథకం అమలు చేస్తామన్నారు. కిలోవాట్‌కు రూ. 30 వేలు, 2 కిలోవాట్‌లకు రూ. 60 వేలు రాయితీ కాగా రూ. 18 వేల వరకు ప్రతి కిలో వాట్‌కు, జీహెచ్‌ఎస్, ఆర్‌డబ్ల్యూఎ కోసం 500 కిలోవాట్ల రాయితీ అందుబాటులో ఉంటుందన్నారు. 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్‌కు రూ. 78 వేలు రాయితీ కాగా రాయితీ మొత్తం నేరుగా వి నియోగదారుల బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు.

# 2035 నాటికి రిటైల్ వ్యాపారం




దేశంలో రిటైల్ వ్యాపారం శరవేగంగా విస్తరిస్తోంది. 2025 నాటికి రూ.90 లక్షల కోట్ల నుంచి రూ.95 లక్షల కోట్ల మధ్య ఉన్న ఈ వ్యాపారం 2035 నాటికి రూ.210 లక్షల కోట్ల నుంచి రూ.215 లక్షల కోట్లకు...రూ.215 లక్షల కోట్లకు బీసీజీ, ఆర్ఏఐ నివేదిక. దేశంలో రిటైల్ వ్యాపారం శరవేగంగా విస్తరిస్తోంది. 2025 నాటికి రూ.90 లక్షల కోట్ల నుంచి రూ.95 లక్షల కోట్ల మధ్య ఉన్న ఈ వ్యాపారం 2035 నాటికి రూ.210 లక్షల కోట్ల నుంచి రూ.215 లక్షల కోట్లకు చేరనుంది.

# రైజింగ్' సాధ్యమా



విద్యారంగంలో చారిత్రాత్మక మార్పులు తెస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆర్భాటంగా ప్రకటించింది. నాణ్యమైన, నైపుణ్యాలతో కూడిన విద్యను అందిండమే లక్ష్యమని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో గొప్పగా చెప్పారు. మాటల్లో కనిపించిన చిత్తశుద్ధి కేటాయింపుల్లో మచ్చుకైనా కానరాలేదు. విద్యారంగంలో చారిత్రాత్మక మార్పులు తెస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆర్భాటంగా ప్రకటించింది. నాణ్యమైన, నైపుణ్యాలతో కూడిన విద్యను అందిండమే లక్ష్యమని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో గొప్పగా చెప్పారు. మచ్చుకైనా కానరాలేదు. బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.26,674 కోట్లు మాత్రమే కేటాయించారు. తూతూమంత్రమేనని బడ్జెట్‌లో కేటాయింపులు చూస్తే స్పష్టమైపోతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి బడ్జెట్‌లో విద్యకు రూ.21,292 కేటాయించగా, ఇది మొత్తం బడ్జెట్‌లో 7.31 శాతం కాగా, రెండో బడ్జెట్‌లో రూ.23,108 కోట్లు, మొత్తం బడ్జెట్‌లో 7.57 శాతం కేటాయించింది. ప్రస్తుతం మూడో బడ్జెట్‌లో 8.22 శాతంతో గత ఏడాది కంటే కొద్ది పెంపు మాత్రమే ఉన్నది. ఈ లెక్కన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ అయిన 15% శాతం బడ్జెట్‌ను చేరుకోవడానికి ఎన్నేండ్లు కావాలో మరి?

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసిన ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



**పల్లె వెలుగు న్యూఢిల్లీ.**

న్యూ ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆమె నివాసంలో మంగళవారం ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, రిటైర్డ్ ఐ జి లు, ఏ డి జి లు,, సి ఐ ఎస్ ఎఫ్ డి ఐ జీ స్థాయి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలు, ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిపాదనలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తెలియజేయడం జరిగింది. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, అవసరమైన విధాన మార్పుల కోసం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని వారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి సిపిఐ డిమాండ్




**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్:-**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఇవాళ పేరు సోముల గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం కార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వమే చెల్లించాలని వారు కోరారు. అలాగే ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు బాడుగ ఇళ్లలో నివసిస్తున్న పేద ప్రజలకు ఇంటి అద్దెను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేరుసోముల పంచాయతీ సెక్రటరీ విక్రమ్ కి డిమాండ్ పత్రాన్ని సమర్పించారు. పేదల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి ఏ. అబ్రహం, రాజశేఖర్, గోపాల్, సవిత, జ్యోతి, వెంకటలక్ష్మి, చంటి, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఈవీ విప్లవానికి ఊతం

**ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు**

**గ్రామీణ ప్రాంతాల్లో ఈవీల ప్రోత్సాహం**

**పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు**

**పల్లె వెలుగు**



తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. మహీంద్రా సంస్థ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు ప్రకటించగా, దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్వచ్ఛమైన రవాణా వ్యవస్థకు బలం చేకూర్చుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న ఈ ప్రత్యేక డిస్కౌంట్ వల్ల ఈవీ వాహనాల కొనుగోలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ వాహనాల వినియోగం పెరగడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విప్లవానికి కేంద్రబిందువుగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా ప్రభుత్వం వివిధ ప్రోత్సాహక చర్యలు చేపడుతోంది. చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తూ ఈ రంగాన్ని బలోపేతం చేస్తోంది.మహీంద్రా వంటి సంస్థలు ముందుకు రావడం ఈ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వంతో కలిసి పనిచేసే సంస్థలు పెరిగితే ఈవీ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మహీంద్రా సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఈవీ వినియోగం పెరగడానికి ఇలాంటి భాగస్వామ్యం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటాం








**నంద్యాల లో మంత్రి ఫరూక్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా లో ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు .**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వమే చెల్లించాలని, ఇంటి స్థలాలు ఇవ్వని పక్షంలో బాడుగ ఇళ్లలో ఉన్నటువంటి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు అద్దెను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని టౌన్ హాల్ నుండి మంత్రి ఫరూక్ క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అర్హులైన పేద ప్రజలతో మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయక తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మురళీధర్, ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, ధనుంజయ్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూమన్ శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, మరియు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు ఇల్లు లేనటువంటి నిరుపేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు







**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బనగానపల్లి దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ. 20 మంది దివ్యాంగులకు 16 వేల రూపాయల విలువ చేసే నెలవారీ మందుల పంపిణీ. పదిమంది దివ్యాంగులకు ఐఎంఏ హెల్త్ కార్డుల పంపిణీ. దివ్యాంగుల సేవలు నిరంతరం కొనసాగుతాయి: డాక్టర్ రవి కృష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో దివ్యాంగులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో జి.పి.వెంకటస్వామి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు గుత్తి శ్రీహరి సౌజన్యంతో బనగానపల్లె కు చెందిన దివ్యాంగురాలు బాల సుబ్బమ్మ కు మూడు చక్రాల సైకిల్ ని అందజేశారు. నంద్యాలకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సుష్మ సౌజన్యంతో 20 మంది దివ్యాంగులకు నెలవారి మందులను పంపిణీ చేశారు. పదిమంది దివ్యాంగులకు ఐఎంఏ నంద్యాల హెల్త్ కార్డులను ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ అవసరమైన దివ్యాంగులకు నెలవారి మందులు పంపిణీ, మూడు చక్రాల సైకిళ్లు,చక్రాల కుర్చీలు,వినికిడి యంత్రాలు,చంక కర్రలు వంటి ఉపకరణాలు అందజేసే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల కాలంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా ఐఎంఏ హెల్త్ కార్డులను దాదాపు నాలుగు వేల మందికి అందజేశామని. ఈ కార్డుల ద్వారా నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులలో ఉచిత ఓ.పి.డి సేవలు పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ హెల్త్ కార్డులు అవసరమైన వారు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం లో సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా పబ్బు తులసి కృష్ణ పద్మశాలియ ట్రస్ట్ తరపున దివ్యాంగులకు ఒక కుట్టు మిషన్ అందజేస్తున్న పబ్బు తులసి కృష్ణ ను, నెల రోజులు ఉచిత ఓ పి డి సేవలు అందించి ఇకపై ప్రతి గురువారం పేద వారందరికీ ఉచిత ఓపిడి సేవలు అందిస్తామని ప్రకటించిన ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ లను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, సభ్యులు రామయ్య, పబ్బు తులసి కృష్ణ, దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మార్చి 31 నాటికి విద్యుత్ స్తంభాల ఏర్పాటు పూర్తి చేయాలి







**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆర్డీఎస్ఎస్ పథకం కింద వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ స్తంభాల పనులను సంబంధిత శాఖలు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేసి, మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీఎస్ఎస్ పథకం అమలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైలం సబ్ డీఎఫ్ఓ బబితా కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా అందిస్తూ నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా విద్యుత్ ట్రిప్పులు తగ్గించి, లో వోల్టేజ్ సమస్యలను నివారిస్తూ స్థిరమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్ & బీ రహదారులకు సంబంధించిన 7 ప్రదేశాల్లో ఇరువైపుల విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అంతరాయాలు లేకుండా సంబంధిత శాఖలు, రెవెన్యూ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే పరిధిలోని 11 ప్రదేశాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సంబంధిత అధికారులు సంయుక్తంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ పరిధిలోని 4 ప్రదేశాల్లో పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో చర్చించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాటు చేసిన 15 విద్యుత్ స్తంభాల పనులను కూడా సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు. టోల్ గేట్ల పరిసరాల్లో అధిక సాంద్రతతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల వల్ల పంటల దిగుబడిపై ప్రభావం పడుతోందని రైతుల నుంచి పీజీఆర్ఎస్‌లో వినతులు వస్తున్న నేపథ్యంలో, ఆ సమస్యలను గమనించి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు.

# కలెక్టర్ నిధులతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం





జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

లారీ డ్రైవర్లకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు, నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో రూ. 2.40 లక్షల వ్యయంతో, గంటకు 1000 లీటర్ల (ఎల్ పి హెచ్) సామర్థ్యం గల ఆధునిక ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత జనవరి 31న లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు డ్రైవర్లు శుద్ధమైన తాగునీటి అవసరాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. వారి అవసరాన్ని ప్రాధాన్యంగా తీసుకుని తక్షణమే ఆర్‌ఓ ప్లాంట్ మంజూరు చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఈ ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా లారీ, ఆటో డ్రైవర్లకు మాత్రమే కాకుండా సమీప ప్రాంత ప్రజలకు కూడా శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛమైన నీటి వినియోగం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రజల ఆరోగ్య రక్షణలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్లాంట్‌లో అధునాతన ఫిల్ట్రేషన్ సాంకేతికత, సమృద్ధిగా నిల్వ ట్యాంకులు, సురక్షిత పంపిణీ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్లాంట్ నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభంతో లారీ మరియు ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని గౌరవించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శ్రీనివాసులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు




బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 24 :

పశువులకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా బండి ఆత్మకూరు మండలంలో పశు వైద్య సిబ్బంది గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. బి కోడూరు కడప గ్రామాలలో 550 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పశువైద్యాధికారి జోష్ణ ఆహోలు సమీరా, ప్రసన్న, ఉమామహేశ్వరి, గోపాలమిత్రలు శివ శేఖర్ పాల్గొన్నారు. లింగాపురంలో 4 పశువులకు చిన్నదేవలాపురం గ్రామంలో 350 పశువులకు వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగింది జేవివోలు లక్ష్మీనారాయణ సునీల్ కుమార్ సుధాకర్ రెడ్డి రమేష్ ఆహోలు శివశంకర్ రెడ్డి గోపాలమిత్రాలు శంకర్ తోపాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. నేడు లింగాపురంలో ఉచిత ఆరోగ్య శిబిరం లింగాపురం గ్రామంలో బుధవారం మార్కెట్ యార్డ్ వారి సౌజన్యంతో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. దీనితోపాటు ఫెర్టిలిటీ క్యాంపును కూడా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్, పశు సంవర్ధక సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశు వైద్య అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రైతే రాజు కావాలన్నదే ప్రభుత్వ సంకల్పం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



పల్లె వెలుగు -ప్యాపిలి



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమని డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్యాపిలి మండలం అలేబాద్ గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతే రాజు కావాలన్నది తమ సంకల్పమని స్పష్టం చేశారు. నేరుగా రైతుల ఖాతాల్లోకే సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న పెట్టుబడి సాయం ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే చేరుతోందని ఆయన వివరించారు. దీనివల్ల రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. సాగులో మెరుగైన ఫలితాల కోసం రైతులు పాటించాల్సిన పంచసూత్రాలపై ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. రాయితీపై ప్రభుత్వం అందించే ధృవీకరించిన విత్తనాల మోతాదుకు మించి పురుగుమందులు వాడకుండా జాగ్రత్త వహించడం. అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వాడుకోవడం.దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వ వేదికల ద్వారా మద్దతు ధర పొందడం. రాయితీ విత్తనాలు, ఎరువుల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగకూడదని, వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి సాగు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. "దళారులను నమ్మి మోసపోవద్దు, ప్రభుత్వం కల్పించిన వేదికల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోండి" అని రైతులకు పిలుపునిచ్చారు. గిరిజన పాఠశాల సందర్శన అనంతరం ఎమ్మెల్యే అలెబాద్ తాండాలోని గిరిజన పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, నాయకులు సుదర్శన్, హార్టికల్చర్ ఆఫీసర్ కల్యాణి, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజేష్, మండల వ్యవసాయ అధికారులు, స్థానిక నాయకులు,అలేబాద్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మను కలిసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్

ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం.. సమస్యలపై వినతి

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని మంత్రి నివాసం (క్యాంప్ ఆఫీస్) లో జరిగిన ఈ భేటీలో కార్పొరేషన్ నూతన డైరెక్టర్లు కూడా పాల్గొన్నారు. కీలక అంశాలు: ఆహ్వానం: త్వరలో జరగనున్న విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ల అధికారిక ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా మంత్రి వారికి చైర్‌పర్సన్ ఆహ్వాన పత్రికను అందజేశారు.సమస్యల వివరణ: ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సామాజిక, ఆర్థిక సమస్యలను చైర్‌పర్సన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కులవృత్తుల వారికి చేయూతనివ్వడం, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. మంత్రి హామీ: వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి సవితమ్మ.. కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి మరియు కార్పొరేషన్ బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు తునికిపాటి శివ, సుతారు రాఘవేంద్ర మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా 'ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

క్షయ రహిత సమాజమే లక్ష్యం: ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

వ్యాస రచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

"ప్రజల శక్తితో క్షయాన్ని అంతం చేయవచ్చు" అనే నినాదంతో మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కమ్యూనిటీ మెడిసిన్, పల్మనరీ మెడిసిన్ విభాగాలు మరియు జిల్లా క్షయ నివారణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పోటీల్లో విద్యార్థుల ఉత్సాహం: ఈ సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, పీజీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాస రచన: మొత్తం 63 మంది విద్యార్థులు పాల్గొనగా.. అక్షయ పి (ఫైనల్ ఇయర్) ప్రథమ, అలేఖ్య పి ద్వితీయ, తేజశ్రీ (ఫస్ట్ ఇయర్) తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. క్విజ్ పోటీలు: హోరాహోరీగా సాగిన క్విజ్ పోటీలో డాక్టర్ సాయి సౌమ్య, డాక్టర్ శ్రీలక్ష్మి బృందం ప్రథమ బహుమతి సాధించగా, డాక్టర్ సబీహా బృందం ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. యువతే కీలక పాత్ర పోషించాలి: కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇండియా శుభప్రదలు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సమాజంలో అవగాహన పెంపొందించడంలో వైద్య విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్, పల్మనరీ మెడిసిన్ విభాగాల అధ్యాపకులు డాక్టర్ అరుణ, డాక్టర్ రేణుక, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పుష్పలత, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ రవి నాయక్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు శాంతీరామ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని టీ. వెంకటేశ్వరి ఎంపిక



**నంద్యాల ప్రతినిధి. మార్చి 24 (పల్లె వెలుగు ):**

నంద్యాలలోని శాంతీరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ చదువుతున్న టీ. వెంకటేశ్వరి, జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. అనంతపురంలోని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 18వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, అనంతపురం ఖో-ఖో జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వెంకటేశ్వరి తన అద్భుతమైన క్రీడా ప్రతిభను చాటి యూనివర్సిటీ జట్టులో స్థానం సంపాదించుకున్నారు. ఈమె ఏప్రిల్ 1 నుండి 4 వరకు కర్ణాటకలోని దావణగెరె యూనివర్సిటీలో జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఖో-ఖో టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. వెంకటేశ్వరి సాధించిన ఈ విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం, ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి, హెడ్ ఫారూక్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదోని నియోజకవర్గంలో ఓటర్ మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష

**90% లక్ష్య సాధనకు బిఎల్వోలు కృషి చేయాలి.**

**జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్.**





**ఆదోని (పల్లె వెలుగు):**

జిల్లాలో జరుగుతున్న ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమం పురోగతిపై జాయింట్ కలెక్టర్ ఈ రోజు ఆదోని నియోజకవర్గంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) కనీసం 90 శాతం మ్యాపింగ్ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఆదోని నియోజకవర్గంలో ప్రస్తుతం ఓటర్ మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప పురోగతి నమోదవుతున్నదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఇంచార్జి అజయ్ కుమార్, తహశీల్దార్ శేషఫణి, డిప్యూటీ తహశీల్దార్ బాబు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదోనికి పార్లమెంట్ స్థానంతో పాటు రెండు ఎమ్మెల్యే స్థానాలు ఇవ్వాలి

**ఆదోని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు నూర్ అహ్మద్ డిమాండ్.**



**ఆదోని (పల్లె వెలుగు):**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పార్లమెంటు స్థానాలు మరియు అసెంబ్లీ స్థానాల పెంపుపై హర్షం వ్యక్తం చేసిన ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూర్ అహ్మద్. రాష్ట్రంలో అత్యధిక నిర్లక్ష్యానికి గురవుతున్న ఆదోని కేంద్రంగా పార్లమెంటు స్థానం మరియు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు ఈ విషయమై గళం విప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్ర యాదవ్, శ్రీనివాస్,నాగరాజ్,త్యాగరాజ్, వెంకటేష్, జర్నలిస్టు సంఘం సభ్యులు హుసేన్ పాల్గొన్నారు.

# వర్క్‌షాప్‌లు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి







**నంద్యాల ప్రతినిధి. మార్చి 24 (పల్లె వెలుగు ):**

శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో "మైక్రోసాఫ్ట్ అజ్యూర్ ఏఐ ఫండమెంటల్స్ పై ఒకరోజు హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య వనరుల వ్యక్తిగా శుభ్ర ప్రకాష్ మోడల్ హాజరై, అజ్యూర్ వేదికపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలు, ప్రాక్టికల్ వినియోగం గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలో నేర్చుకోవాలని సూచించారు. విభాగాధిపతి డా. జే. డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా పి. జేకబ్ విజయ కుమార్ గారు వ్యవహరించారు. అలాగే స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు సర్టిఫికేషన్‌కు సంబంధించిన అవగాహనతో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా పొందారు.

# సాగునీటి సమస్య లేకుండా చివరి ఆయకట్టుకు నీళ్లు అందిస్తాం -డి ఈ రవీంద్రబాబు






**దొర్నిపాడు మార్చి 24 పల్లె వెలుగు న్యూస్**

రైతులు సాగుచేసిన వరి పంటలకు సాగునీటి సమస్య లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని డి ఈ రవీంద్రబాబు అన్నారు, సోమవారం దొర్నిపాడు 24వ లాక్ వద్ద సాగునీటి సంఘం అధ్యక్షులు రైతులతో డి ఈ సమావేశం నిర్వహించారు కేసీలో ప్రవహిస్తున్న నీటిని అధికారులు నీటి సంఘం అధ్యక్షులు పరిశీలించారు,ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృషి ఆమె విజ్ఞప్తి మేరకు ఆమె రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్చి చివరి వరకు ఏ ఇబ్బంది లేకుండా నీళు అందిస్తామన్నారు ప్రస్తుతం దొర్నిపాడు 24వలాక్ వద్ద ఒక అడుగు నీళ్లు ప్రవహిస్తున్నాయన్నారు, ఈ ప్రవాహం తగ్గకుండా కొనసాగించిచివరి ఆయకట్టు అయిన 27వ లాక్ కింద సాగుచేసిన వరి పైరుకునీరు అందించి అవి పారిన తర్వాత తూములుదించుతూ సమానంగా అందరిరైతులకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా నీటిని వాడుకొని పుష్కలంగా పంటల పండించుకోవాలని ఆయన రైతులను కోరారు, అనంతరం డిసి అధ్యక్షులు బొబ్బూరి చిన్న వెంకటస్వామి, ఏరువ ప్రసాద్ రెడ్డి నీటి సంఘం అధ్యక్షులు నాయుడు శ్రీనివాసులు,నాగరాజు రైతులు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇచ్చిన మాట మేరకు మార్చి 31 చివరి వరకు కేసికి నీళ్లు వస్తాయన్నారు, అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న రైతుల కొరకు పోరాడే నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది ఒక భూమా కుటుంబమే నని వారన్నారు రైతుల కొరకు పోరాటం చేసిరైతులకు మేలు చేసిన భూమ కుటుంబానికి రైతులందరము రుణపడి ఉంటామన్నారు, రైతులకు అండగానిలబడి పంటలకు నీళ్లుఅందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు చక్రవర్తి సురేంద్ర ,సిద్ధి సత్యం కేసీ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం వారోత్సవాలు 5వ రోజు





**రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం**

**ప్రతి రైతుకు సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా కూటమి ప్రభుత్వం.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్న మీకోసం వారోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా 5వ రోజు నారాయణపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి రైతుకు సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అలాగే రైతులకు కరపత్రాలను పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులతో సన్నిహితంగా మమేకమవుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ శారదా భాయ్, రంగస్వామి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, ఎల్.ఎల్.సి చైర్మన్ రామస్వామి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, రంగన్న, జిందే శంకర్, ఎక్స్ కౌన్సిలర్ అంజి, అయ్యన్న, గిడ్డయ్య, కిష్టప్ప,



శ్రీరాములు, వెంకటేష్, చాగి రాము, చాగి గుల, చక్రవర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు ఎక్స్ ఎంపీటీసీ చంద్రశేఖర్, ఎంపీటీసీ కర్రెప్ప, సిద్ధిలింగ, గణేష్, చంద్రబాబు, కోసిగి మల్లికార్జున,మల్లేష్, గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నెట్టకల్ క్రికెట్ టోర్నమెంట్





**విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి**

**ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు**

**ఆదోని (పల్లె వెలుగు):**

విద్యతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో ఉగాది పండుగ పురస్కరించుకొని నెట్టేకల్ ఛాలెంజర్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలు నిర్వహించారు. మంగళవారం ఫైనల్ మ్యాచ్లో తారాపురం వర్సెస్ నెట్టేకల్ టీములో పోటీ పడగా తారాపురం విజయం సాధించింది. ఫైనల్ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిద్ధార్థ నాయుడు ముందుగా గెలుపు పొందిన తారాపురం జట్టుకు మరియు రన్నప్ గా నిలిచిన నెట్టకల్ టీములకు ఆయన షీల్డ్ తో పాటు నగదు అందించారు. మొదటి బహుమతి సిద్ధార్థ నాయుడు 20016లో అందించడం జరిగింది. రెండవ బహుమతి మహేష్ యాదవ్ 15016 ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధార్థ నాయుడు మాట్లాడుతూ గ్రామాలలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసమని, క్రీడలతో కూడా ఉన్నత స్థాయిలో ఉండొచ్చని తెలిపారు. ఆదోని నియోజకవర్గం లో చాలా గ్రామాలలో ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించే వారందరికీ కూడా తమ పార్టీ అండదండలు ఉంటుందని పేర్కొన్నారు. నెట్టకల్ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోటీలు నిర్వహించిన వారందరికీ ఆయన ప్రశంసించారు. అనంతరం మహేష్ యాదవ్ మాట్లాడుతూ నెట్టేకల్ ఛాలెంజర్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రీడలకు కాకుండా నెట్టేకల్ గ్రామ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మరియు ఉమాపతి నాయుడు ఎప్పుడు కూడా సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. అదే బాటలో యువ నాయకులు సిద్ధార్థ నాయుడు మరియు మారుతి నాయుడు కూడా క్రీడలతోపాటు గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ కూడా ముందుంటారు అన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి క్రీడల వల్ల ఐక్యతతో పాటు నైపుణ్యం కూడా ఉంటుందని పేర్కొన్నారు. నెట్టేకల్ టిడిపి నాయకులు రవీంద్ర సింగ్,ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ వైబి ఈరన్న, వీరారెడ్డి యాదవ్, వీరాంజనేయులు గ్రామ ప్రజలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోళ్ళపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు




**మిడుతూరు. మార్చి 24 (పల్లె వెలుగు ):**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం, రోళ్ళపాడు గ్రామంలోని శ్రీరామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ధర్మప్రచారకులు కె. సిద్దారెడ్డి శ్రీరామపట్టాభిషేకంపై ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. తితిదే ఇలాంటి కార్యక్రమాలను మారుమూల గ్రామాలలో కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పేరెడ్డి వేంకట రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలు మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉపన్యాసం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామి రెడ్డి, ధర్మప్రచారకులు బొంతు రామ్మోహన్, ధర్మప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఎన్.చిన్న నారాయణ, అర్చకులు టి.మనోహర్ శర్మ, ఇ. వెంకటేశ్వర్లు గౌడు, ఇ. నారాయణ గౌడు, యోగి ఎల్లయ్యతో పాటు భజన మండలి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# ఆదాయ పెంపులో జిల్లాను ముందంజలో నిలపాలి





**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత వార్షిక లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా తదితర విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంకతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆదాయ వృద్ధి సాధించేందుకు ప్రతి శాఖ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖకు వార్షికంగా రూ.1200 కోట్ల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు రూ.1159 కోట్ల ఆదాయం సాధించడం జరిగిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 10 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. మైనింగ్ శాఖకు రూ.247 కోట్ల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు రూ.231 కోట్ల ఆదాయం సమీకరించారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖకు రూ.757.89 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.584.27 కోట్ల మేర ఆదాయం వసూలు చేసినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో మిగిలిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో రూ.15 వేలకుపైగా వేతనం పొందుతున్న ఉద్యోగుల నుండి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయడానికి అవసరమైన వివరాలను సేకరించి సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి (డీఈఓ) కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖకు రూ.201 కోట్ల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు రూ.183 కోట్ల ఆదాయం నమోదైందని తెలిపారు. రవాణా శాఖకు రూ.160.54 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటి వరకు రూ.117.33 కోట్ల ఆదాయం సమీకరించినట్లు చెప్పారు. అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేసి గత ఆర్థిక సంవత్సరాన్ని మించి లక్ష్యాలను అధిగమించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# అడవుల సంరక్షణ అందరి బాధ్యత: కళా జాతరలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పిలుపు

**హోళగుంద పల్లె వెలుగు మార్చి 23**



పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవుల పాత్ర అత్యంత కీలకమని, వన్యప్రాణులను మరియు అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని నేరనికి గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “కళా జాతర“ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అడవికి నిప్పు పెట్టకూడదు, చెట్లు నరకకూడదు, జంతువులను వేటాడకూడదు, వన్యప్రాణులను సంరక్షించుకోవాలి, చెట్లే మనకు ఆరోగ్య రక్ష చెట్లు ఉంటేనే మనకు వర్షాలు పడతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు విమల్ కుమార్, బాలకృష్ణ గ్రామ పెద్దలు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప, టిడిపి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ మల్లికార్జున, కాగల గిరప్ప, పోస్ట్ తిమ్మప్ప, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గడివేముల శ్రీ మూల పెద్దమ్మ జాతరకు వచ్చిన భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం మూల పెద్దమ్మకు జాతరకు వచ్చిన భక్తాదులకు మూల పెద్దమ్మ అమ్మవారికి దర్శించుకోవడానికి వచ్చేటువంటి భక్తులకు ఆలయ ప్రాంగణంలో లిసింగల్ విండో ఛైర్మన్ శ్రీ దేశం సత్యనారాయణ రెడ్డి మంచినీటి సౌకర్యం మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అలాగే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ వారికి సూచించడం జరిగింది.. ఈకార్యక్రమంలో లిశ్రీ దేశం నరేంద్ర రెడ్డి గారు ,దేశం శివనాగిరెడ్డి ,దుబ్బ శ్రీనివాస్ రెడ్డి ,దేశం సంజీవ రెడ్డి ,కూరువ శ్రీనివాసులు,మహేష్,అన్వర్ బాషా, చిన్న రాజు, నాగవలి,శివ,చిట్టి బాబు,లింగన్న తదితరులు పాల్గొన్నారు....

# ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయండి




**కొలిమిగుండ్ల విలేకరి( పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**

బనగానపల్లెలో నిర్వహించనున్న,ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొలిమిగుండ్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం మరియు కార్మిక సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తున్నదని తెలిపారు. దేశంలో పెరుగుతున్న ధరలు, కార్మికులకు సరైన వేతనాలు లేకపోవడం, భద్రతా సౌకర్యాల లేమి వంటి సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని అన్నారు. కార్మికుల ఐక్యత ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. అందువల్ల కొలిమిగుండ్ల మండలంలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బనగానపల్లెలో జరిగే ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు ఈ మహాసభలు ముఖ్యమైన వేదికగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి శ్రీరంగ, మండల ఉపాధ్యక్షుడు జీవయ్య , కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల గృహ నిర్మాణ శాఖ ఏ ఈ గా కేశవ్ బాధ్యతలు

బేతంచెర్ల మార్చి 24 (పల్లెవెలుగు) :--



బేతంచర్ల మండలం అసిస్టెంట్ ఇంజనీర్ కేశవ్ మంగళవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బదిలీల్లో భాగంగా అవుకు నుండి ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఏ ఈ శ్రీనాథ్ నాయుడు అవుకు మండలానికి బదిలీ అయ్యారు. బేతంచెర్ల మండల ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన తనను నేరుగా కలవవచ్చునని అలా కలిసిన వారికి తక్షణమే పరిష్కరిస్తానని,అర్హులైన పేదలందరికీ గృహాల మంజూరు చేయిస్తానని వారు భరోసా ఇచ్చారు.

# కొత్తబుర్జులో వైభవంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవర: ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

డోన్ మండలం కొత్తబుర్జు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి కు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. పండుగలు, దేవరలు మన సంస్కృతికి ప్రతీకలని, ఇవి ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న దేవాలయాల అభివృద్ధికి మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ మండల స్థాయి నాయకులు, గ్రామ సర్పంచ్,ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి సిపిఐ డిమాండ్




కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్:-

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఇవాళ పేరు సోముల గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం కార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వమే చెల్లించాలని వారు కోరారు. అలాగే ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు బాడుగ ఇళ్లలో నివసిస్తున్న పేద ప్రజలకు ఇంటి అద్దెను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేరుసోముల పంచాయతీ సెక్రటరీ విక్రమ్ కి డిమాండ్ పత్రాన్ని సమర్పించారు. పేదల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి ఏ. అబ్రహం, రాజశేఖర్, గోపాల్, సవిత, జ్యోతి, వెంకటలక్ష్మి, చంటి, థామస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్.

పల్లెవెలుగు బేతంచెర్ల (మార్చి 24):--

నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి, లేకుంటే అద్దె గృహాలలో ఉండే పేదల అద్దెను ప్రభుత్వమే చెల్లించాలని సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బేతంచెర్ల పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్.యన్న ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ నాగమణికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామీణ, పట్టణ పేదలకు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాలను గుర్తించి గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని, పేదల ఇళ్ళు నిర్మాణానికై సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర, ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా 5 లక్షల చొప్పున మంజూరు చేయాలని, లేనియెడల అద్దె గృహాలలో నివాసం ఉన్న పేద కుటుంబాలకు అద్దెను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు ఇప్పటికే గత ప్రభుత్వంలో ఇచ్చిన లేఅవుట్లను మార్పు చేసి ఇవ్వాలని రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి నిరుపేదలైన అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు, పాలకుల నిర్లక్ష్యానికి పేద ప్రజలు ఏళ్లకు ఏళ్ళు బలవుతూనే ఉన్నారని బలహీనుల పైన బలవంతులు అధికారం చెల్లాయిస్తే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి అధికారంలోకి రాక ముందు పేదల గురించి




మాట్లాడుతాడు కానీ అధికారంలోకి వచ్చాకా వారి గురించి పట్టించుకోడం లేదనీ ఆరోపించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, సీనియర్ నాయకులు ఎర్రగుడి రాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు రామచంద్రుడు, సిపిఐ నాయకులు మధు, భాస్కర్, ఖదీర్, శ్రీరాములు, సోమన్న, నాగేశ్వరరావు, సుబ్బరాయుడు, బాలు, రాము, పుల్లయ్య, రాముడు, పెంచలయ్య, గోపి, బుజ్జి, పెద్ద పుల్లయ్య, విష్ణు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్







మహానంది, పల్లె వెలుగు

నల్లమల ఘాట్ రోడ్డులో ఐదు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడి ఏడు గంటల వరకు వాహనదారులు అవస్థలు పడ్డారు. సోమవారం అర్ధరాత్రి మహానంది మండల పరిధిలోని శ్రీ సర్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ సమీపాన నల్లమల ఘాట్ రోడ్డులో స్పిరిట్ ట్యాంకర్ బోల్తా పడింది.నంద్యాల నుండి శ్రీకాకుళానికి వెళ్తున్న సమయంలో డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా బోల్తా పడిందని ప్రయాణికులు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ కి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. దీంతో నంద్యాల–గిద్దలూరు రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. సమాచారం అందుకున్న మహానంది ఎస్ ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి,సిరివెళ్ల ఎస్సై, వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్ల సాయంతో వాహనాన్ని పక్కకు తొలగించి మార్గాన్ని సుగమం చేశారు. దీంతో వాహనాల రాకపోకలు యధావిధిగా



సాగడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# హోటళ్లలో కల్తీ కలకలం -ఆదోనిలో ఆవకాయ హోటల్ కలకలం







ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ యాజమాన్యాలు. అధికారుల దాడిలో బహిర్గతమైన నిర్లక్ష్యం! ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో పాడైన ఆహార పదార్థాలు ప్రజల్లో ఆందోళన



ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని పట్టణంలో ఆవకాయ రెస్టారెంట్‌లో జరిగిన ఘటన సంచలనం రేపింది. ఒకవైపు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి సమక్షంలో శుభ్రత, నాణ్యతపై అవగాహన సమావేశం జరుగుతుండగా అదే సమయంలో కింద అంతస్తులో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిజాలను బయటపెట్టాయి. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ నేతృత్వంలో జరిగిన తనిఖీల్లో ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన పాడైన ఆహారం, చికెన్ బయటపడింది. వెంటనే అధికారులు వాటిని స్వాధీనం చేసుకుని పారవేశారు. పై అంతస్తులో హోటల్ నిర్వాహకులకు శుభ్రతపై పాఠాలు చెబుతుండగా కింద మాత్రం నిర్లక్ష్యంగా నిల్వ ఉంచిన ఆహారం కనిపించడంతో అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే నాణ్యత విషయంలో రాజీ పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించిన నేపథ్యంలో అదే హోటల్‌లో ఇలాంటి పరిస్థితులు వెలుగులోకి రావడం ఆశ్చర్యానికి గురిచేసింది.ఈ ఘటనతో పట్టణంలోని







ఇతర హోటళ్ల పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. అన్ని హోటళ్లపై విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉగాది పండుగ తర్వాత మొదటి మంగళవారం పోటెత్తిన భక్తజనం



(గడివేముల మూల పెద్దమ్మ ఆలయానికి.)



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం మూల పెద్దమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మొదటి మంగళవారం రావడంతో భక్తజనం బారులు తీయడం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులు కాయ కర్పూరం మరియు పొట్టేళ్లను కందూరు చేసేవారీతిలో చాలా సందడిగా మారింది సదుర ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ వారు మరియు ఆలయ చైర్మన్ సంబంధిత అధికారులు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గడివేముల పోలీస్ ఎస్సై నాగార్జున రెడ్డి తన సిబ్బందితో ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో భక్తులకు సౌకర్యాలు కల్పించి అమ్మవారి దర్శనం చేసుకునే విధంగా సులువుగా వెళ్లే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగింది , భక్తులకు ఇతర దూర ప్రాంతాల నుంచి కొలిచిన వారికి కొంగు బంగారంలా తలిచే ఈ పెద్దమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంటుందని సదుర ప్రాంతాల నుంచి భక్తుల భక్తులకు ఇది ఒక నమ్మకం అమ్మవారి కోరిక మేరకు కొంతమంది ఆడ మగ చిన్న పెద్ద అనే తేడా లేకుండా కోరికలు తీర్చే వారికి నమ్మకం ఉన్న భక్తులు కొంతమంది అమ్మవారికి తలనీలాలు సమర్పించడం జరిగింది. మూలపెద్దమ్మ హుండీ లెక్కింపు చేసినట్లు ఈఓ హనుమంతరావు తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణంలో తాత్కాలిక హుండీని లెక్కించారు. ఆలయానికి లెక్కింపు ద్వారా రూ.45,852 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి నాగప్రసాద్, చైర్మన్ దేశం రమణారెడ్డి సిబ్బంది, రామ సుబ్బయ్య , ఆలయకమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణే మానవ మనుగడకు మూలం:డీఆర్వో







**మహానంది, పల్లె వెలుగు**

అడవులను సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని మహానంది డీఆర్వో హైమావతి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను అడవుల పై అవగాహన కల్పించేందుకు పచ్చర్ల లోని జంగిల్ సఫారీ ఏర్పాటు చేశారు. అనంతరం పచ్చర్ల లోని ఏకో టూరిజం, నల్లమల్ల అడవిలోని వన్యప్రాణుల ఆవాసాలు, వృక్ష సంపద, రైల్వే మార్గంలోని బొగదను చూపించారు. డీఆర్వో మాట్లాడుతూ..స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే ప్రధాన మూలాధారమని స్పష్టం చేశారు. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే అడవుల రక్షణ అత్యవసరమని అన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. చెట్లను పెంచితేనే మానవాళికి మనుగడాని, పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాసులు,ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, మౌనిక, శ్రీలత, రమణయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# యూఎన్ఐ జర్నలిస్టులపై దౌర్జన్యం

**పల్లెవెలుగు మార్చి 24**

హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామంటూ ఢిల్లీ పోలీసులు శుక్రవారం యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా(యూఎన్ఐ) వార్తాసంస్థ కార్యాలయానికి సీల్ వేశారు. కాగా ఆ వార్తా సంస్థ ఈ చర్యను అనూహ్య దురాగతంగా, మీడియా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించింది. వార్తా సంస్థ ఆఫీసుకు సీల్ వేసిన న్యూఢిల్లీ పోలీసులు. హైకోర్టు ఉత్తర్వుల మేరకే చర్యలని మీడియాకు వివరణ ఇది మీడియా స్వేచ్ఛపై దాడి అన్న బాధిత సంస్థ( హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామంటూ ఢిల్లీ పోలీసులు శుక్రవారం యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా(యూఎన్ఐ) వార్తాసంస్థ కార్యాలయానికి సీల్ వేశారు. కాగా ఆ వార్తా సంస్థ ఈ చర్యను అనూహ్య దురాగతంగా, మీడియా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించింది. పోలీసులు తమ ఉద్యోగినులపై దురుసుగా ప్రవర్తించినట్లు యూఎన్ఐ ఆరోపించింది. అయితే చట్టపరమైన ప్రక్రియనే అనుసరించామని, ప్రతీది వీడియో తీసినందున ఎలాంటి తప్పిదాలు జరగలేదని డీఎస్పీ(న్యూఢిల్లీ) సచిన్ శర్మ విలేకరులకు తెలిపారు. తమ భూ కేటాయింపును రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ యూఎన్ఐ దాఖలు చేసిన పిటిషన్‌ని ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిన తర్వాత ఆ ప్రాంగణానికి సీల్ వేసే ప్రక్రియను నిర్వహించడానికి పోలీసులు పెద్ద సంఖ్యలో శుక్రవారం రాత్రి యూఎన్ఐ కార్యాలయానికి చేరుకున్నారు. కేంద్ర గృహ, పట్టణ శాఖ పరిధిలోని తమ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని ల్యాండ్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫీస్(ఎల్ అండ్ వో) గతంలో యూఎన్ఐకి ఆదేశాలు జారీ చేసింది. వార్తాసంస్థకు చేసిన భూ కేటాయింపును రద్దు చేసిన దరిమిలా ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి దీన్ని సవాల్ చేస్తూ యూఎన్ఐ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా వార్తాసంస్థ



అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు భూ కేటాయింపు రద్దును సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. కాగా, తమ ప్రాంగణానికి సీల్ వేసేందుకు వచ్చిన పోలీసుల ప్రవర్తనను యూఎన్ఐ ప్రస్తుత యాజమాన్యం ది స్టేట్స్‌మన్ ఖండించింది. దాన్ని అసాధారణ దురుసు ప్రవర్తనగా, భారత్‌లో మీడియా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించింది. భారత్‌లో మీడియా స్వేచ్ఛపై జరిగిన అనూహ్య దురాగతం, దాడి ఇది. దేశంలోని అత్యంత పురాతన వార్తాసంస్థ యూఎన్ఐకి చెందిన ఆఫీస్‌పై ఒక ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ కూడా సిగ్గుపడేలా పోలీసు బలగాలు అక్షరాలా దాడి చేశాయి అని స్టేట్స్‌మాన్ ఎక్స్ పోస్టులో ఆరోపించింది. సంస్థ ఉద్యోగులు తమ వస్తువులను తీసుకునేందుకు కూడా సమయం ఇవ్వలేదని పేర్కొంది. యాజమాన్యాన్ని బయటే నిలబెట్టి ఉద్యోగులపై లోపల దౌర్జన్యం చేశారని సంస్థ తెలిపింది. ఈ చర్య పత్రికా స్వేచ్ఛపై తీవ్ర ఆందోళన కలగచేస్తోందని మరో ఎక్స్ పోస్టులో యూఎన్ఐ తెలిపింది. ఎక్స్‌లో షేర్ అయిన ఓ వీడియోలో వాగ్వాదం సందర్భంగా ఒక మహిళా పోలీసు మహిళా జర్నలిస్టు పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న దృశ్యం కనిపించింది. అదుపు తప్పిన ఆ మహిళా జర్నలిస్టు కింద పడిపోగా వెనుక నుంచి ఒక వ్యక్తి గట్టిగా అభ్యంతరం తెలియచేస్తూ ఇదేం పని మేడమ్. చేతులు, కాళ్లు విరిగిపోగలవు. అయినా ఇదేం పద్ధతి అని ఆ మహిళా పోలీసును ప్రశ్నించడం వినిపించింది. కొందరు పోలీసులు విధుల్లో ఉండి మద్యం సేవించినట్లు తెలుస్తున్నది. ఇద్దరు న్యాయవాదులు, ఢిల్లీ పోలీసులు మా సిబ్బందిపై దుర్భాషలాడారు అని యూఎన్ఐ తెలిపింది. 'పోలీసులు అనవసరంగా తొందర వార్తాసంస్థ యూఎన్ఐకి చెందిన ఆఫీస్‌పై ఒక ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ కూడా సిగ్గుపడేలా పోలీసు బలగాలు అక్షరాలా దాడి చేశాయి అని స్టేట్స్‌మాన్ ఎక్స్ పోస్టులో ఆరోపించింది. సంస్థ ఉద్యోగులు తమ వస్తువులను తీసుకునేందుకు కూడా సమయం ఇవ్వలేదని పేర్కొంది. యాజమాన్యాన్ని బయటే నిలబెట్టి ఉద్యోగులపై లోపల దౌర్జన్యం చేశారని సంస్థ తెలిపింది. ఈ చర్య పత్రికా స్వేచ్ఛపై తీవ్ర ఆందోళన కలగచేస్తోందని మరో ఎక్స్ పోస్టులో యూఎన్ఐ తెలిపింది. ఎక్స్‌లో షేర్ అయిన ఓ వీడియోలో వాగ్వాదం సందర్భంగా ఒక మహిళా పోలీసు మహిళా జర్నలిస్టు పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న దృశ్యం కనిపించింది. అదుపు తప్పిన ఆ మహిళా జర్నలిస్టు కింద పడిపోగా వెనుక నుంచి ఒక వ్యక్తి గట్టిగా అభ్యంతరం తెలియచేస్తూ పడ్డారు' యూఎన్ఐ ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకునే సందర్భంగా జరిగిన పోలీసుల దురుసు ప్రవర్తన, మితిమీరిన బల ప్రయోగాన్ని మూడు ప్రముఖ జర్నలిస్టు సంఘాలు ఖండించాయి. హైకోర్టు ఉత్తర్వు అమలు చేయడంలో పోలీసులు అనవసరమైన తొందరపాటుకు పాల్పడ్డారని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ వుమెన్స్ ప్రెస్ కోర్ వేర్వేరు ప్రకటనల్లో విమర్శించాయి. ఈ ప్రక్రియలో శుక్రవారం సాయంత్రం జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నాయి.

# ప్రైవేటు స్కూలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు





**గూడూరు పల్లెవెలుగు మార్చి 24**

ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అంటూ విద్యార్థులతో కలిసి గ్రామ వీధులలో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు గూడూరు మండలం జూలకల్లు గ్రామంలో ఎంపీపీ ఎస్ స్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గ్రామం లో ఉన్న తల్లిదండ్రులకు 2025 26వ విద్యా సంవత్సరం ముగుస్తుందని ముందే ఎన్నో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను ఆకర్షిస్తుంటారు. కాబట్టి ప్రైవేట్ స్కూల్లో వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ ప్రైవేట్ స్కూల్ కి మరియు ఏ ఇతర హాస్టల్స్ కి వెళ్ళవద్దు అని, అన్ని సౌకర్యాలు మన ఊరిలో నీ ఉన్నత పాఠశాలలో ఉన్నాయని,ఎంపీపీ ఎస్ జులకల్ ఉపాధ్యాయులు తెలిపారు అందరు సీనియర్ టీచర్స్ పిల్లలకు భోధన చేయడానికి సిద్ధంగా వున్నామంటూ మోటివేషన్ చేసి ఉచితంగా పుస్తకాలు బట్టలు ప్రభుత్వం ఇస్తుంది అంటూ పిల్లలకు తల్లిదండ్రులకు నచ్చచెప్పారు కాబట్టి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు టీచర్లు కోరారు.

# నంద్యాలలో ఫుడ్ పాయిజన్ కలకలం

**ఫంక్షన్‌లో మిగిలిన ఆహారం తిని 60 మందికి అస్వస్థత**

**నంద్యాల కలెక్టరేట్ :**



నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వైఎస్ఆర్ నగర్ బుడగ జంగాల కాలనీలో ఫుడ్ పాయిజన్ జరిగి సుమారు 60 మంది అస్వస్థతకు గురయ్యారు. వెల్దుర్తిలో ఆదివారం జరిగిన ఒక ఫంక్షన్ నుండి వంట మాస్టర్ తీసుకువచ్చిన మిగిలిపోయిన ఆహారాన్ని సోమవారం సాయంత్రం కాలనీవాసులు తిన్నారు. ఆ ఆహారం వికటించడంతో మధ్యాహ్నం నుండి పలువురు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితుల్లో అత్యధికులు స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లో, మరికొందరు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. డిఎంహెచ్ఒ డాక్టర్ ఆర్ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నలు ఆస్పత్రులను సందర్శించి బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎవరికీ ప్రాణాపాయంలేదని అధికారులు వెల్లడించారు. నెల్లూరు పర్యటనలో ఉన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజకుమారి, వైద్య అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా తక్షణమే నాణ్యమైన చికిత్స అందించాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధితుల ఇళ్లకు వెళ్లిసిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పుల్ల నరసింహ, శివ మాట్లాడుతూ.. ఆహారంతో పాటు ఇక్కడి తాగునీరు కలుషితం కావడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని బాధితులు చెబుతున్నారని, అధికారులు తక్షణమే తాగునీటి నాణ్యతను పరీక్షించాలని డిమాండ్ చేశారు.

# గరికపాటి వ్యాఖ్యలపై ఎస్ఎఫ్ఐ నిరసన

**కాకినాడ :**



ప్రవచనకారుడు గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. కాకినాడ జిల్లా కేంద్రంలోని భానుగుడి సెంటర్‌లో మంగళవారం గరికపాటి ఫొటోకు కోడిగుడ్లతో అభిషేకం చేస్తూ నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ లోవరాజు, ఎం గంగా సూరిబాబు మాట్లాడుతూ ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అమానవీయమన్నారు. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు మిథ్య అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. పేదరికంలో ఉన్న విద్యార్థులు పౌష్టికాహారం అందక వందలాదిమంది చనిపోతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, దానిని బిచ్చమని పిలవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. గరికపాటి వ్యాఖ్యలు కనీస విజ్ఞత లేనివన్నారు.

# అంకెల గారడీలో సామాజిక న్యాయం ఎక్కడ

**పల్లె వెలుగు**



ప్రజాస్వామ్యంలో బడ్జెట్ అంటే కేవలం ఆదాయ-వ్యయాల పట్టిక మాత్రమే కాదు. అది ఒక రాష్ట్రం ఎటు దిశగా పయనిస్తుందో, ఎవరి అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంటుందో చెప్పే సామాజిక-ఆర్థిక దిశానిర్దేశం. ఒక రకంగా చెప్పాలంటే, బడ్జెట్ అనేది ప్రజల ఆశయాలకు అద్దం పట్టే రాజకీయ పత్రం. ప్రజాస్వామ్యంలో బడ్జెట్ అంటే కేవలం ఆదాయ-వ్యయాల పట్టిక మాత్రమే కాదు. అది ఒక రాష్ట్రం ఎటు దిశగా పయనిస్తుందో, ఎవరి అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంటుందో చెప్పే సామాజిక-ఆర్థిక దిశానిర్దేశం. ఒక రకంగా చెప్పాలంటే, బడ్జెట్ అనేది ప్రజల ఆశయాలకు అద్దం పట్టే రాజకీయ పత్రం. కానీ, మార్చి 20న శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన రూ.3,24,234 కోట్ల భారీ బడ్జెట్ అట్టడుగు వర్గాల్లో ఆశలు రేకెత్తించాల్సింది పోయి, తీవ్ర నిరాశను మిగిల్చింది. ముఖ్యంగా తెలంగాణ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీల విషయంలో ఈ బడ్జెట్ 'అంకెల గారడీ'గానే మిగిలిపోయింది.రాష్ట్ర వార్తలుతెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదం బహుజనులలో గొప్ప ఆశలు రేపిం ది. వనరుల సమాన పంపిణీ జరుగుతుందని అందరూ భావించారు. కానీ కాంగ్రెస్ పాలనలో 'నిధులు' అనే అంశం బీసీలకు అందని ద్రాక్షగానే మిగిలింది. 2014-15లో లక్ష కోట్ల రూపాయలతో ఉన్న రాష్ట్ర బడ్జెట్, నేడు మూడు లక్షల కోట్లు దాటింది. బడ్జెట్ పరిమాణం పెరిగిన నిష్పత్తిలో బీసీల అభివృద్ధిపై ఖర్చు పెరగకపోవడం గమనార్హం. ఇది కేవలం సాంకేతిక లోపం కాదు, ఒక నిర్మాణాత్మకమైన అన్యాయం. ప్రభుత్వ కుల సర్వే ప్రకారం రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీలకు ఈ బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో బీసీల వాటా కేవలం 3.85 శాతం! జనాభాకు, కేటాయింపులకు పొంతన లేకపోవడం సామాజిక న్యాయం అనే మాటకు అర్థాన్నే మార్చేస్తున్నది. నిరుడు కేటాయింపులతో పోలిస్తే స్వల్పంగా పెరిగినట్టు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఆ నిధులు ఖర్చు కావడం లేదనేది చేదు నిజం. గడిచిన రెండేండ్ల గణాంకాలను పరిశీలిస్తే ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటిదో స్పష్టమవుతున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.9,200 కోట్లు కేటాయించి కేవలం రూ.2,080 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే కేటాయించిన దాంట్లో 22 శాతం కూడా వెచ్చించలేదు. ఇక 2025-26లో రూ.11,400 కోట్లు కేటాయించి, సుమారు రూ.3,000 కోట్లే ఖర్చు పెట్టారు. అధికారంలోకి రాకముందు 'కామారెడ్డి డిక్లరేషన్' పేరుతో ఏటా రూ.20,000 కోట్లు, ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని ఇచ్చిన హామీ నేడు ఎన్నికల మోసంగా మారిందా అనే అనుమానం కలుగుతున్నది. రెండేండ్లలో కనీసం రూ.5,000 కోట్లు కూడా ఖర్చు చేయకపోవడం బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపునకు నిదర్శనం. బీసీల స్వయం ఉపాధికి వెన్నెముకగా ఉండాల్సిన కార్పొరేషన్లు నేడు నిధులు లేక వెలవెలబోతున్నాయి. 2014-23 మధ్య కాలంలో బీసీ కార్పొరేషన్లకు రూ.2,642 కోట్లు కేటాయించి కనీసం 26 శాతం ఖర్చు చేశారు. కానీ, గత రెండేండ్ల కాలంలో రూ.1,363 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఎంబీసీ (ఎంబీసీ) కార్పొరేషన్, వివిధ కుల ఫెడరేషన్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. కేటాయింపులు కాగితాలకే పరిమితమై, విడుదలైన నిధులు మాత్రం సున్నాగా మారడంతో లక్షలాది మంది చేతివృత్తుల వారు, నిరుద్యోగ యువత ఉపాధి కోల్పోతున్నారు. ప్రభుత్వం వద్ద ఆర్భాటపు ప్రాజెక్టులకు, ఆడంబరపు ప్రచారాలకు భారీగా ఖర్చు పెడుతామని చెప్తున్నది. కానీ, బీసీల స్వయం ఉపాధి విషయం వచ్చేసరికి 'రెవెన్యూ లోటు'ను సాకుగా చూపిస్తున్నది. రాష్ట్రంలోని రైతు పథకాల్లోనూ బీసీలకు అన్యాయమే జరుగుతున్నది. తెలంగాణలో సుమారు 50 లక్షల భూమిలేని బీసీ కుటుంబాలు ఉన్నాయి. రైతు భరోసా వంటి పథకాలు భూమి ఉన్న వారికే లబ్ధి చేకూరుస్తుండటంతో, భూమి లేని నిరుపేద బీసీలకు ఈ పథకాల ద్వారా ఒక్క పైసా కూడా అందడం లేదు. ఫలితంగా సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నది. భూమి లేని కౌలు రైతులకు, రైతు కూలీలకు చేయూత అందిస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైంది? ఎంతకాలం బీసీలు కేవలం సబ్సిడీల మీదే బతకాలి? వారిని సాధికారులుగా, స్వావలంబన పొందేలా చేసే విజన్ ఈ బడ్జెట్లో ఎక్కడా కనిపించడం లేదు? ప్రభు త్వం చెప్తున్న 'ఫ్యూచర్ సిటీ', '3 ట్రిలియన్ ఎకానమీ' లక్ష్యాల్లో బీసీలు భాగస్వా ములు కాదా? వారికి వాటా లేకపోతే మాటల్లో చెప్తు న్న అభివృద్ధి ఎవరి కోసం? విద్యారంగంలో బీసీ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. సుమారు రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే దుస్థితి నెలకొన్నది. ఇతర రాష్ట్రాల్లో చదివే బీసీ విద్యార్థులకు ట్యూషన్ ఫీ చెల్లింపులు లేవు, ఉద్యోగ నియామకాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై స్పష్టత లేదు. విద్య, ఆర్థిక సహాయం లేకుండా బీసీలు ఎలా ఎదుగుతారు? మాటల్లో అంబేద్కర్ పేరు జపిస్తూ, బీసీలను విస్మరించడం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదు, ప్రజలను మోసం చేయడమే. బడ్జెట్లో వాటా కోరడం సాయం కాదు అది బీసీల హక్కు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆడంబరాల కోసం ఖర్చులు తగ్గించి, జ్యోతిబా పూలే బీసీ సబ్‌ప్లాన్ వెంటనే అమలు చేయాలి. బీసీ కార్పొరేషన్లకు కనీసం రూ.50,000 కోట్లు కేటాయించి, కులవారీ లబ్ధిదారుల డాటాను వెల్లడించాలి. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రోజులు పోవాలి. సామాజిక న్యాయం జరగకపోతే, రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఐక్యంగా గళం ఎత్తడం ఖాయం.

డిక్లరేషన్' పేరుతో ఏటా రూ.20,000 కోట్లు, ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని ఇచ్చిన హామీ నేడు ఎన్నికల మోసంగా మారిందా అనే అనుమానం కలుగుతున్నది. రెండేండ్లలో కనీసం రూ.5,000 కోట్లు కూడా ఖర్చు చేయకపోవడం బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపునకు నిదర్శనం. బీసీల స్వయం ఉపాధికి వెన్నెముకగా ఉండాల్సిన కార్పొరేషన్లు నేడు నిధులు లేక వెలవెలబోతున్నాయి. 2014-23 మధ్య కాలంలో బీసీ కార్పొరేషన్లకు రూ.2,642 కోట్లు కేటాయించి కనీసం 26 శాతం ఖర్చు చేశారు. కానీ, గత రెండేండ్ల కాలంలో రూ.1,363 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఎంబీసీ (ఎంబీసీ) కార్పొరేషన్, వివిధ కుల ఫెడరేషన్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. కేటాయింపులు కాగితాలకే పరిమితమై, విడుదలైన నిధులు మాత్రం సున్నాగా మారడంతో లక్షలాది మంది చేతివృత్తుల వారు, నిరుద్యోగ యువత ఉపాధి కోల్పోతున్నారు. ప్రభుత్వం వద్ద ఆర్భాటపు ప్రాజెక్టులకు, ఆడంబరపు ప్రచారాలకు భారీగా ఖర్చు పెడుతామని చెప్తున్నది. కానీ, బీసీల స్వయం ఉపాధి విషయం వచ్చేసరికి 'రెవెన్యూ లోటు'ను సాకుగా చూపిస్తున్నది. రాష్ట్రంలోని రైతు పథకాల్లోనూ బీసీలకు అన్యాయమే జరుగుతున్నది. తెలంగాణలో సుమారు 50 లక్షల భూమిలేని బీసీ కుటుంబాలు ఉన్నాయి. రైతు భరోసా వంటి పథకాలు భూమి ఉన్న వారికే లబ్ధి చేకూరుస్తుండటంతో, భూమి లేని నిరుపేద బీసీలకు ఈ పథకాల ద్వారా ఒక్క పైసా కూడా అందడం లేదు. ఫలితంగా సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నది. భూమి లేని కౌలు రైతులకు, రైతు కూలీలకు చేయూత అందిస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైంది? ఎంతకాలం బీసీలు కేవలం సబ్సిడీల మీదే బతకాలి? వారిని సాధికారులుగా, స్వావలంబన పొందేలా చేసే విజన్ ఈ బడ్జెట్లో ఎక్కడా కనిపించడం లేదు? ప్రభు త్వం చెప్తున్న 'ఫ్యూచర్ సిటీ', '3 ట్రిలియన్ ఎకానమీ' లక్ష్యాల్లో బీసీలు భాగస్వా ములు కాదా? వారికి వాటా లేకపోతే మాటల్లో చెప్తు న్న అభివృద్ధి ఎవరి కోసం? విద్యారంగంలో బీసీ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. సుమారు రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే దుస్థితి నెలకొన్నది. ఇతర రాష్ట్రాల్లో చదివే బీసీ విద్యార్థులకు ట్యూషన్ ఫీ చెల్లింపులు లేవు, ఉద్యోగ నియామకాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై స్పష్టత లేదు. విద్య, ఆర్థిక సహాయం లేకుండా బీసీలు ఎలా ఎదుగుతారు? మాటల్లో అంబేద్కర్ పేరు జపిస్తూ, బీసీలను విస్మరించడం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదు, ప్రజలను మోసం చేయడమే. బడ్జెట్లో వాటా కోరడం సాయం కాదు అది బీసీల హక్కు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆడంబరాల కోసం ఖర్చులు తగ్గించి, జ్యోతిబా పూలే బీసీ సబ్‌ప్లాన్ వెంటనే అమలు చేయాలి. బీసీ కార్పొరేషన్లకు కనీసం రూ.50,000 కోట్లు కేటాయించి, కులవారీ లబ్ధిదారుల డాటాను వెల్లడించాలి. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రోజులు పోవాలి. సామాజిక న్యాయం జరగకపోతే, రాబోయే రోజుల్లో బీసీ సమాజం

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మదనపల్లి టౌన్**

జిల్లాలో అమలవుతున్న వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని అంకిశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, కార్యక్రమం ద్వారా రైతులకు కలుగుతున్న ప్రయోజనాలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు సమగ్ర ప్రోత్సాహం అందించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని ప్రతి మండలంలో పకడ్బందీగా నిర్వహించి, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ విధానాలు, పంటల ఎంపిక, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో వార్షికంగా కనీసం 15 శాతం వృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతును ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఐదు దశల్లో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు భూమి రికార్డులు, ఇ-క్రాప్ నమోదు లోపాలు, సర్వే నంబర్ల మార్పులు, బ్యాంకు రుణాల మంజూరు సమస్యలు, ఉమ్మడి ఖాతాల కారణంగా పాస్ పుస్తకాల జారీ ఆలస్యం వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ భూమి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'రెవిన్యూ క్లినిక్స్' ద్వారా ఇప్పటికే అనేక సంవత్సరాలుగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించామని తెలిపారు.రైతులు తెలిపిన తాజా సమస్యలను కూడా త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ, జిల్లా మండల అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల రూపురేఖలు మార్చడమే 'ముస్తాబు' లక్ష్యం :కలెక్టర్

**గుమ్మలక్ష్మీపురం:**



గ్రామాల రూపురేఖలను మార్చి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడమే 'ముస్తాబు' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. అందరూ పట్టణాల్ని చూసి ఇలా ఉండాలని చెబుతారని, కానీ మీ శ్రమదానంతో మీ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని కురాసింగి గ్రామస్తులను కొనియాడారు. మండలంలోని ముస్తాబు గ్రామంగా రూపుదిద్దుకున్న కురాసింగి గ్రామానికి కలెక్టర్ మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామాన్ని పరిసరాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన గ్రామస్తులు, అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో, రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఇటువంటి ఘనత మీ గ్రామానికే దక్కిందని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని కితాబిచ్చారు. గతంలో ఈ గ్రామం అత్యధిక మలేరియా కేసులు నమోదయ్యే ప్రాంతంగా ఉండేదని, ముస్తాబు అమలు తర్వాత గత ఐదు నెలలుగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, ఇది ఒక సామాజిక విప్లవమని ఆయన అన్నారు. మలేరియా రహిత గ్రామంగా ఒక రికార్డు అని ప్రశంశించారు. గ్రామంలో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే సంప్రదించడానికి ఆశా వర్కర్లు, ఎఎన్ఎం, వైద్యాధికారుల ఫోన్ నెంబర్లను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ కురాసింగి గ్రామస్తులంతా ఐక్యమత్యంతో నిర్వహించుకున్న 'గ్రామ ముస్తాబు' కార్యక్రమం కంటికి పండువలా జరిగిందన్నారు. గ్రామాలు అత్యంత పరిశుభ్రంగా ఉండడం వల్ల ఎటువంటి వ్యాధులు దరిచేరవని, ఈ మార్పులకు కలెక్టర్ శ్రీకారం చుట్టిన 'ముస్తాబు' కార్యక్రమమే కారణమని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ వల్ల తమ గ్రామం గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్తాబు అమలు తర్వాత గత ఐదు నెలలుగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, ఇది ఒక సామాజిక విప్లవమని ఆయన అన్నారు. మలేరియా రహిత గ్రామంగా ఒక రికార్డు అని ప్రశంశించారు. గ్రామంలో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా అత్యంత సుందరంగా తయారైందని కురాసింగి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం ఉంటే గ్రామాలు ఎలా అభివద్ధి చెందుతాయో కురాసింగి నిదర్శనంగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి, ఐసిడిఎస్ పీడీ టి.కనకదుర్గ, డిపిఒ టి.కొండలరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ల పంపిణీలో తాత్సారం ఎందుకు

**పార్వతీపురం టౌన్ : పల్లె వెలుగు**



టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని సిపిఎం జిల్లాకార్యదర్శి కె.గంగునాయుడు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు అడ్డాపుశిల వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను మంగళవారం సిపిఎం ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ 2017లో పార్వతీపురం మున్సిపాల్టీలో పేదలను గుర్తించి వారికి శాశ్వత గృహ వసతి కల్పించే ఉద్దేశంతో అప్పటి టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల పథకాన్ని ప్రారంభించి1420 మంది లబ్ధిదారులకు ఈ పథకం వర్తింప చేసిందని తెలిపారు. ఇందులో 768 ఇళ్లు నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ఇళ్లను తక్షణమే పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా లబ్ధిదారులకు అప్పగించేందుకు ఎందుకు తాత్సారం చేస్తున్నారని కూటమి నాయకులను ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ టిడ్కో ఇళ్ల సమస్యపై ఒక్క రోజూ స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే పేదలు శాశ్వత గృహాల్లేక తమ సంపాదనంతా ఇళ్ల అద్దెలకు వెచ్చిస్తున్నారని, ఈ ఇళ్లను పేదలకు అప్పగిస్తే వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు.టిడ్కోఇళ్ల అప్పగింత కై దశల వారీ పోరాటంనిర్మాణం పూర్తయిన 768 టిడ్కో ఇళ్లను లబ్ది దారులకు అప్పగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, మిగిలిన 652 మంది లబ్ధిదారులు షేర్ కాపిటల్‌గా చెల్లించిన సుమారు కోటీ 36 లక్షల రూపాయలను వడ్డీతో సహా ప్రభుత్వం తిరిగి లబ్ధిదారులకు చెల్లించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఈ సమస్యలపై ఈనెల 25 నుంచి 28 వరకు పట్టణంలో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే సంప్రదించడానికి ఆశా వర్కర్లు, ఎఎన్ఎం, వైద్యాధికారుల ఫోన్ నెంబర్లను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ కురాసింగి గ్రామస్తులంతా ఐక్యమత్యంతో నిర్వహించుకున్న 'గ్రామ ముస్తాబు' కార్యక్రమం కంటికి పండువలా జరిగిందన్నారు. గ్రామాలు అత్యంత పరిశుభ్రంగా ఉండడం వల్ల ఎటువంటి వ్యాధులు దరిచేరవని, ఈ మార్పులకు కలెక్టర్ శ్రీకారం చుట్టిన 'ముస్తాబు' కార్యక్రమమే కారణమని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ అనంతరం ఈనెల 31న లబ్ధిదారులతో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కురాసింగి గ్రామస్తులంతా ఐక్యమత్యంతో నిర్వహించుకున్న 'గ్రామ ముస్తాబు' కార్యక్రమం కంటికి పండువలా జరిగిందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బివి రమణ, పట్టణ నాయకులు పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, బి.లక్ష్మి, ఎస్ చిన్నారావు, ఎం వెంకటరమణ, సిహెచ్ మౌళి పాల్గొన్నారు.

# కనులపండువగా పట్టాభిరాముడి ధ్వజారోహణం



పల్లె వెలుగు

వాల్మీకిపురం వాల్మీకిక్షేత్రం శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ధ్వజారోహణంతో శ్రీ పరాభవనామ సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి టిటిడి వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రో చ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య సకల దేవతలను ఆహ్వానిస్తూ గరుడ పటాన్ని ఎగురవేశారు. నాగదోషం, సంతాన ప్రాప్తి కోసం మహిళలకు కొడి ప్రసాదం పంపిణీ చేశారు. అంతకుముందు వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, అలంకరణ, తోమాలసేవ, యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన సీతాలక్ష్మణ సమేత పట్టాభిరామస్వామి ఉత్సవ మూర్తులకు ఉయ్యాల మండపంలో ఊంజల్‌సేవ నిర్వహించారు. ధ్వజారోహణంతో సకల దేవతలు, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, టిటిడి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, సలహాదారులు శ్రీనివాసాచార్యులు, ఆలయ అధికారి కృష్ణమూర్తి, నాగరాజ, నగేష్, టిడిపి నాయకులు రాజేంద్రాచారి, కోసూరి చంద్రమౌళి, గాంధీపేట రమణ, వైసిపి నాయకులు చింతల ఆనందరెడ్డి, బిడ్డల కేశవరెడ్డి, భక్తులు పాల్గొన్నారు. గజవాహనంపై ఊరేగిన ప్రతాపరాముడు : బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు శ్రీ పట్టాభిరాముడు రాత్రి 8 గంటల నుండి గజవా హనంపై తిరుమాఢ వీధుల్లో విహరించారు. వాహనం ఎదుట మహిళలు పిండిదీపాలతో స్వాగతం పలికారు. కోలాటాలు, చెక్కభజనలు, కేరళ వాయిద్యాల నడుమ శ్రీ పట్టాభిరాముడు గజవాహనంపై విహరించారు. బ్రహ్మోత్సవాల్లో నేడు : బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామివారు ముత్యపుపందిరి వాహనం, స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రి హనుమంత వాహనంపై విహరిస్తారు.

# నూరు శాతం పన్నుల వసూలు లక్ష్యం




రాజమహేంద్రవరం సిటీ పల్లె వెలుగు

మార్చి 31 నాటికి నూరు శాతం పన్నులు వసూలు అయ్యేలా అధికారులు పని చేయాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ విఆర్.కృష్ణతేజ మైలవరపు స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న అధికారులపై అసంతప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరచని క్షేత్రస్థాయి పంచాయతీ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మంగళవారం ఆనం కళా కేంద్రంలో ఎంపిడిఒలు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ అభివద్ధి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతానికి పన్నుల వసూళ్లు కీలకమని, లక్ష్య సాధనలో అలసత్వం అసలు సహించబోమని హెచ్చరించారు. జిల్లాలో కొన్ని గ్రామ పంచాయతీలలో భారీ మొత్తంలో పన్నులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టి సారించి వసూళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. పన్నులు చెల్లించని వారిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా పన్నులు చెల్లించే విధానాన్ని అమలు చేయడం వల్ల పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కలిగిందని తెలిపారు. పట్టణ ప్రాంతాల మాదిరిగానే గ్రామీణ ప్రాంతాల్లోనూ ముందస్తు పన్ను చెల్లింపుదారులకు ప్రోత్సాహకాలు అందించే దిశగా ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నట్లు వెల్లడించారు. పంచాయతీ సెక్రటరీలకు పదోన్నతుల కోసం ప్రత్యేక ఛానల్ ఏర్పాటు చేసినట్లు, పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను కూడా మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

# ప్రపంచ-శాంతిని నెలకొల్పాలి

విజయనగరం టౌన్ : పల్లె వెలుగు




ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికఎల్‌బిజి భవన్ నుండి ఆర్‌టిసి కాంప్లెక్సు వరకు శాంతి ర్యాలీ నిర్వహించి, అనంతరం అక్కడ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ ఆయిల్ బావుల మీద పెత్తనం సాధించడానికి అమెరికా ప్రపంచ వినాశనానికి పాల్పడిందని ఆరోపించారు. ఇజ్రాయిల్‌ను ఉపయోగించుకొని అత్యంత దుర్మార్గంగా మారణ హోమ యుద్ధాన్ని చేస్తుందని అన్నారు. యుద్ధం కారణంగా, స్కూల్ పిల్లలు, వృద్ధులు, సామాన్య ప్రజలు అనేకమంది చనిపోయారని అన్నారు.

# సేవా దృక్పథంతో పనిచేస్తున్న డాక్టర్ రఫీ ఆరిఫా భాను దంపతులకు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నెల రోజుల పాటు తమ ఆసుపత్రిలో ఉచిత ఓపి సేవలు అందించి పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన జీస్సార్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మహమ్మద్ రఫీ మరియు డాక్టర్ అరిఫా బాను దంపతులను జమీయతే ఉలేమహింద్ మరియు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు అంజద్ భాష సిద్ధికి మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో వైద్యం సామాన్యుడికి భారంగా మారుతున్న తరుణంలో, రంజాన్ మాసం మొత్తం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. డాక్టర్ రఫీ దంపతుల సేవా నిరతి ఇతర వైద్యులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ప్రతి గురువారం ఉచిత ఓపి: సన్మాన గ్రహీత డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. మానవ సేవయే మాధవ సేవగా భావించి ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కేవలం రంజాన్ మాసానికే పరిమితం కాకుండా, ఇకపై ప్రతి గురువారం ఉచిత ఓపి సేవలను కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు. డాక్టర్ రఫీ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఇమాముల సంఘం నాయకులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమీయతే ఉలేమహింద్ ప్రతినిధులు, జిల్లా ఇమాముల సంఘం నాయకులు మౌలానా మహబూబ్బాషా హాఫిజ్ అబ్దుల్ సలాం హాఫిజ్ షాబుద్దీన్ హాఫిజ్ ఫక్రుద్దీన్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు నడ్డి విరుస్తున్న ప్రభుత్వమిది

పల్లె వెలుగు



సాలూరు: రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తోందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. మంగళవారం మాజీ డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన రెండేళ్లలో టిడిపి ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. విత్తనం నుంచి ఎరువుల కొనుగోలు వరకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వైసిపి హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువుల సరఫరాతో పాటు రైతులు పండించిన పంట కొనుగోలు చేసిందన్నారు. ఇప్పుడు రైతుల పరిస్థితి దీనాతిదీనంగా మారిందని విమర్శించారు. మొక్కజొన్నకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 అయితే ప్రయివేటు వ్యాపారులు రూ.1500 నుంచి రూ.1600 కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కావున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకునే స్థితిలో టిడిపి ప్రభుత్వం లేదన్నారు. జిల్లాలో గత ప్రభుత్వం హయాంలో మంజూరైన పనులే ఇప్పుడు జరుగుతున్నాయని, కొత్తగా మంజూరైన అభివృద్ధి పనులేవీ లేవన్నారు. పట్టణంలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి వైసిపి హయాంలోనే 70 శాతం పనులు జరిగాయన్నారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులనే తాము మంజూరు చేసినట్లు టిడిపి నాయకులు గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో పేదలకు ఒక కొత్త పింఛను కూడా మంజూరు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం వుందని చెప్పారు. స్థానిక గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి గిరిజన అభివృద్ధి, సంక్షేమం పట్టడం లేదన్నారు. ఆమె మంత్రిగా కుటుంబ వ్యవహారాలు చక్కబెట్టుకోవడం, సొంత ప్రయోజనాలే పరమావధిగా పని చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో గిరిజన విద్యార్థుల మరణాలపై స్పందించలేని స్థితిలో మంత్రి ఉన్నారని ధ్వజమెత్తారు. వందపడకల ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా ఇంఛార్జి మంత్రి కూడా లేకుండా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దొంగతనంగా, ఆదరాబాదరాగా ఆసుపత్రిని ప్రారంభించాల్సిన అవసరం ఎందుకొచ్చిందనీ ప్రశ్నించారు. నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు పెరిగాయని, చిరుద్యోగుల తొలగింపులు, వేధింపులు ఎక్కువయ్యాయనిశ్రీనివాసరావు ఆరోపించారు.మంత్రి అహంకారం తో విర్రవీగిపోతున్నారు: రాజన్నదొర మంత్రి సంధ్యారాణి అహంకారంతో విర్రవీగిపోతున్నారని మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర ఆరోపించారు. పట్టణంలో ఆటో స్టాండ్‌ను కూలదోసి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. అంతా నా ఇష్టం అనే అహంకారంతో మంత్రి విర్రవీగిపోతున్నారని విమర్శించారు. వందపడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా అరుకు ఎంపీ డాక్టర్ తనూజరాణికి మూడు రోజుల ముందు అధికారులు ఆహ్వానించాలని, ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షులు వంగపండు అప్పలనాయుడు, ప్రచార విభాగం జిల్లా కన్వీనర్ గిరిరఘు, సీనియర్ నాయకులు గొర్లి మధుసూదనరావు, పిరిడి రామకృష్ణ పాల్గొన్నారు.అహంకారం తో విర్రవీగిపోతున్నారు: రాజన్నదొర మంత్రి సంధ్యారాణి అహంకారంతో విర్రవీగిపోతున్నారని మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర ఆరోపించారు. పట్టణంలో ఆటో స్టాండ్‌ను కూలదోసి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. అంతా నా ఇష్టం అనే అహంకారంతో మంత్రి విర్రవీగిపోతున్నారని విమర్శించారు. వందపడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా అరుకు ఎంపీ డాక్టర్ తనూజరాణికి మూడు రోజుల ముందు అధికారులు ఆహ్వానించాలని, ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షులు వంగపండు అప్పలనాయుడు, ప్రచార విభాగం జిల్లా కన్వీనర్ గిరిరఘు, సీనియర్ నాయకులు గొర్లి మధుసూదనరావు, పిరిడి రామకృష్ణ పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలనకు వందరోజుల కార్యక్రమం

విజయనగరంకోట : పల్లె వెలుగు




జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన క్షయ వందరోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు షతీఎంహెఒ డాక్టర్ జీవనరాణి తెలిపారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సోమవారం తమ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షయను పూర్తిగా నిర్మూలించేందుకు ముందస్తు గుర్తింపు, సమయానికి చికిత్స, పర్యవేక్షణ చాలా ముఖ్యమని చెప్పారు. 'క్షయ వందరోజుల కార్యక్రమం'లో భాగంగా జిల్లాలో అనుమానిత రోగులను గుర్తించి, వారికి తక్షణ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం మార్చి 24 నుంచి వంద రోజుల కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. జిల్లాలో 2019 నుంచి 98,735 పరీక్షలు చేయగా 1289 పాజిటివ్ కేసులు వచ్చాయని, వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంతవరకు కొన్ని గ్రామాలలో పూర్తిగా క్షయ లేదని కేంద్రం నిర్ధారించిందని చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు, రెండు వారాలకు మించి జ్వరం, ఆకలి మందగించడం,బరువు తగ్గడం, చాతిలో నొప్పి, అలసట, కపంలో రక్తం పడటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలగు లక్షణాలు గుర్తించిన వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించి పరీక్షలు చేసి క్షయ ఉన్నట్లయితే మందులు అందజేస్తామన్నారు. దయాబెటిక్, హెచ్‌ఐవి ఉన్నవారికి వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వారిని గుర్తిస్తామన్నారు. క్షయ రోగులకు ప్రభుత్వం ఉచితంగా మందులు, పోషకాహార సహాయం అందిస్తున్నదని, చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తి చేయడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రాణి తదితరులు పాల్గొన్నారు.అన్ని ప్రాంతాలను కవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరీక్షలు చేయించుకున్న ప్రతి వ్యక్తి వివరాలను తప్పనిసరిగా 'నిక్షరు' పోర్టల్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. క్షయ నివారణలో భాగంగా ఈ ఏడాది అద్భుతమైన సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణాధికారిణి డాక్టర్ కె.రాణి, అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ సూర్యనారాయణ, జిల్లా రోగనిరోధక అధికారిణి డాక్టర్ అచ్యుత కుమారి, పిఒ ఎన్‌సిడి డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ పీడీ బాలమణి ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలోని అన్ని ప్రాంతాలను కవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరీక్షలు చేయించుకున్న ప్రతి వ్యక్తి వివరాలను తప్పనిసరిగా 'నిక్షరు' పోర్టల్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

# యుద్ధం తెచ్చిన తంట గ్యాస్ 'గుది' బండ

**విజయవాడ :పల్లె వెలుగు**



తెలుగు రాష్ట్రాలను గ్యాస్ సిలిండర్ల కష్టాలు కుదిపేస్తున్నాయిడ చాలా చోట్ల తెల్లవారుజాము నుంచే గ్యాస్ ఏజెన్సీల ముందు జనాలు పక్షుల్లా వాలిపోతున్నారు. అర్ధరాత్రి రెండు గంటల సమయం నుంచే వినియోగదారులు ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. అయితే, గంటల తరబడి నిలబడటం సాధ్యం కాకపోవడంతో, ప్రజలు తమ చెప్పులను క్యూ లైన్‌లో వరుసగా పెట్టి, తమ స్థానాలను భద్రపరుచుకుంటున్నారు. ఒకప్పుడు కిరోసిన్ కోసం, కుళాయి నీళ్ల కోసం ఇలా క్యూ లో ఉండేవాళ్లం కదా డ అంటూ పడిగాపులు కాస్తున్న జనాలు ఊసులు పెట్టుకుంటున్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆందోళన యుద్ధం ప్రభావంతో గ్యాస్ కొరత కారణంగా డ. బుకింగ్స్ గడువును కేంద్ర ప్రభుత్వం పెంచడంతో కొందరు ఏజెన్సీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొన్ని చోట్ల కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే వార్తలు కూడా వినియోగదారుల ఆందోళనకు కారణమవుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం నిర్దిష్ట గడువుకు ముందే కొంతమంది సిలిండర్ కావాలంటూ వస్తున్నారని చెబుతున్నారు. గతంలో పంపు నీళ్ల కోసం క్యూలో వేచి ఉన్నాం.. ఇప్పుడు ఎక్కువ ధరకు గ్యాస్ సిలిండర్ కోసం క్యూలో నిలబడ్డాం అంటూడ మహిళలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల ఓటిపి చెప్పినా కూడా గ్యాస్ సిలిండర్ ఇవ్వడం లేదని, మరికొన్ని చోట్ల గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పల్లెటూళ్లు కావుకదండీడ కట్టెలపొయ్యి చేసుకొని వండుకోవడానికి ..! అంటూ డ మరికొందరు వాపోతున్నారు. బ్లాక్ మార్కెట్ హోటళ్లు, మెస్‌లు, రెస్టారెంట్లకు గ్యాస్ ఏజెన్సీల నుండి వాణిజ్య సిలిండర్లు సరఫరా కావడం లేదు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే 30 శాతం అల్పాహారశాలలు మూతపడగా.. మెస్సుల్లో ఒక్కపూటే వంట చేస్తున్నారు. మరోవైపు బ్లాక్ మార్కెట్ లో గృహ వినియోగ సిలిండర్‌ను రూ.2 వేలకు విక్రయిస్తున్నారు. వీటిని అడ్డుకోవడంలో పౌరసరఫరాల శాఖ అధికారులు విఫలమవుతున్నారు. క్యాటరింగ్ నిర్వాహకులకు సిలిండర్లు లభించక శుభకార్యాల మెనూలో వడ్డించే వంటకాల రకాలు తగ్గిస్తున్నారు. వంటకు తిప్పలు .. వండినా ముత్యమంతే కట్టెలపొయ్యిలు పెట్టలేమండీడ గ్యాస్ సిలిండర్లను కొనలేండ అందుకే మెనూ తగ్గించాండ అంటూ కొందరు హాస్టళ్ల యాజమాన్యాలు మాట్లాడుతుంటేడ. ' అన్నా డ. గ్యాస్ రేటు తట్టుకోలేకపోతున్నామన్నా డ అందుకే ఎందుకొచ్చిన గొడవ అనుకొని టోటల్‌గా హోటల్ నే బంద్ చేశాం ' అని నిర్వాహకులు చెబుతున్నారు. రెండు రోజుల నుండి కష్టపడితేనే కానీ అరగ్యాస్ బండ దొరకడం లేదు.. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు.. ఈ ఇండ్లలో కట్టెల పొయ్యిలు పెట్టలేమండీ.. ఇంట్లో వంట చేయడం చాలా కష్టంగా ఉందంటూ డ గృహిణులు వాపోతున్నారు. గ్యాస్ బండ దెబ్బకు పెద్ద పెద్ద రెస్టారెంట్లు సైతం మూతపడ్డాయి. వంటకు తిప్పలుడ వండినా ముత్యమంతే అన్నట్లు ఉంది కొన్నిచోట్ల..! ఆటోలు, క్యాబ్‌ల గగ్గోలు ఇలా ఉండగా డ గ్యాస్‌తో నడిచే ఆటోలకు, క్యాబ్‌లకు తిప్పలు తప్పడం లేదు. బంకుల ముందు వాహనాలు క్యూ కడుతున్నాయి. పొద్దునే 4 గంటలకు బంక్ దగ్గరకి బండేసుకొచ్చినా ఇక్కడే మధ్యాహ్నం అయిపోతుంది అంటూ డ లబోదిబోమంటున్నారు. యుద్ధంలో పుట్టిన మంటలుడ ఇక్కడ మాకు మండుతున్నాయి అంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు..! ఇండక్షన్ స్టవ్‌లకు, రైస్ కుక్కర్‌లకు డిమాండ్ ..! గ్యాస్‌బండ్ల కష్టాలతో ఇండక్షన్ స్టవ్‌లకు, రైస్ కుక్కర్‌లకు డిమాండ్ పెరిగింది. ఎలక్ట్రిక్ వంట స్టవ్‌ల కొనుగోళ్లకు జనాలు ఆసక్తి చూపుతున్నారు. హోటళ్లు, హాస్టళ్ల నిర్వాహకులు పెద్ద సైజు ఎలక్ట్రిక్ స్టవ్‌లను కొంటున్నారు. పబ్లిక్ డిమాండ్ పెరగడంతో స్టాక్ లేదంటూ.. వ్యాపారులు చేతులెత్తేస్తున్నారు. మరి ఎలక్ట్రిక్ స్టవ్‌లు కొనే ఆర్థిక శక్తి లేని ప్రజలు డ గ్యాస్ బండ్ల కోసం ఏజెన్సీల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. మధ్యాహ్న భోజనాల కార్మికులు దిక్కులేని స్థితిలో కట్టెలపొయ్యిలపై వండుతున్నారు. క్యాటరింగ్ క్లోజ్ .. ఉపాధి లేక కార్మికుల బాధ ..! పెళ్లిళ్ల సీజన్ వేళ డ గ్యాస్ గుదిబండ మరింత కష్టపెడుతోంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత వేధిస్తోంది. పెళ్లిళ్లకు, శు భకార్యాలకు, విందు భోజనాలకు క్యాటరింగ్ ఇవ్వలేం అంటూ క్యాటరింగ్ సంస్థలు బుకింగ్‌లను ఆపేశారు. ఇప్పటికే వచ్చిన ఆర్డర్లను రద్దు చేసుకుంటున్నారు. క్యాటరింగ్ ఆఫీసుల్లో పనిచేసే కార్మికులు ఉపాధి లేక తాము రోడ్డున పడాల్సి వచ్చిందంటూ కంటతడిపెడుతున్నారు. ఉన్నదే తిను.. లేకపోతే పో పొయ్యే లేకుండా వంట అవుతుందా ? పైసలు పెట్టాలి.. పెట్టింది తినాలిడ అంతేకానీ నాలుకకు నచ్చింది ఇప్పుడు హోటళ్లలో దొరకడం లేదు.. నో పూరి, నో బోండా, నో దోశడ. ఉన్నవాటి రేటులో గ్యాస్ రేటు ఎక్స్ట్రా .. తింటే తిను లేకపోతే పో ..! ఇదీ ప్రస్తుతం హోటళ్లలో, టిఫిన్ సెంటర్లలో పరిస్థితి..! మెనూలో 70 శాతం తగ్గిస్తున్నారట పెరిగిన ధరలు అధికారుల ఆదేశాలతో గ్యాస్ ఏజెన్సీలు వాణిజ్య సిలిండర్లను సంక్షేమ వసతి గృహాలు, ఆసుపత్రులకు మాత్రమే కేటాయిస్తున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లు, మెస్‌లలో రోజుకు సగటున ఐదారు వాణిజ్య సిలిండర్లు వినియోగిస్తారు. వారం రోజులుగా వీటి సరఫరా నిలిపివేయడంతో కొందరు బయట కట్టెల పొయ్యిపై వంట చేయించి హోటళ్లకు తెచ్చి విక్రయిస్తున్నారు. కొందరు హోటళ్లను మూయలేక బయట గృహ అవసరాల సిలిండర్‌ను రూ.2 వేలకు కొంటున్నారు. ఇప్పటికే అల్పాహారం, కూరలు, భోజనం ధరలు రూ.పది నుంచి రూ.20 వరకు పెరిగాయి. పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం తీర ప్రాంతాల్లో ఉండే హోటళ్లు, రిసార్టులు, రెసార్టెంట్లు గ్యాస్ కొరత ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే పర్యాటకులకు వడ్డించే మెనూలో వంటకాలకు కోత పడింది. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకులు రుచులకు దూరమవుతున్నారు. పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వచ్చే పర్యాటకుల సంఖ్య తగ్గిపోతోంది. పూలు, పండ్లు, కూరగాయలు, పాలు ఒకటేమిటీ తాగేదాని నుండి తినేదానివరకు ప్రతీ వస్తువు రేటూ పెరిగింది.. ముఖ్యంగా ఉగాది, రంజాన్ పండుగల వేళ డ ఈ గ్యాస్ బండ ప్రజలపై గుదిబండగా మారింది..!వాహనాలు క్యూ కడుతున్నాయి. పొద్దునే 4 గంటలకు బంక్ దగ్గరకి బండేసుకొచ్చినా ఇక్కడే మధ్యాహ్నం అయిపోతుంది అంటూ డ లబోదిబోమంటున్నారు. యుద్ధంలో పుట్టిన మంటలుడ ఇక్కడ మాకు మండుతున్నాయి అంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు..! ఇండక్షన్ స్టవ్‌లకు, రైస్ కుక్కర్‌లకు డిమాండ్ ..! గ్యాస్‌బండ్ల కష్టాలతో ఇండక్షన్ స్టవ్‌లకు, రైస్ కుక్కర్‌లకు డిమాండ్ పెరిగింది. ఎలక్ట్రిక్ వంట స్టవ్‌ల కొనుగోళ్లకు జనాలు ఆసక్తి చూపుతున్నారు. హోటళు ,, హాస్టళ్ల నిర్వాహకులు పెద్ద సైజు ఎలక్ట్రిక్ స్టవ్‌లను కొంటున్నారు. పబ్లిక్ డిమాండ్ పెరగడంతో స్టాక్ లేదంటూ.. వ్యాపారులు చేతులెత్తేస్తున్నారు. మరి ఎలక్ట్రిక్ స్టవ్‌లు కొనే ఆర్థిక శక్తి లేని ప్రజలు డ గ్యాస్ బండ్ల కోసం ఏజెన్సీల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. మధ్యాహ్న భోజనాల కార్మికులు దిక్కులేని స్థితిలో కట్టెలపొయ్యిలపై వండుతున్నారు. క్యాటరింగ్ క్లోజ్ .. ఉపాధి లేక కార్మికుల బాధ ..! పెళ్లిళ్ల సీజన్ వేళ డ గ్యాస్ గుదిబండ మరింత కష్టపెడుతోంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత వేధిస్తోంది. పెళ్లిళ్లకు, శుభకార్యాలకు, విందు భోజనాలకు క్యాటరింగ్ ఇవ్వలేం అంటూ క్యాటరింగ్ సంస్థలు బుకింగ్‌లను ఆపేశారు. ఇప్పటికే వచ్చిన ఆర్డర్లను రద్దు చేసుకుంటున్నారు. క్యాటరింగ్ ఆఫీసుల్లో పనిచేసే కార్మికులు ఉపాధి లేక తాము రోడ్డున పడాల్సి వచ్చిందంటూ కంటతడిపెడుతున్నారు. ఉన్నదే తిను.. లేకపోతే పో పొయ్యే లేకుండా వంట అవుతుందా ? పైసలు పెట్టాలి.. పెట్టింది తినాలిడ అంతేకానీ నాలుకకు నచ్చింది ఇప్పుడు హోటళ్లలో దొరకడం లేదు.. నో పూరి, నో బోండా, నో దోశడ. ఉన్నవాటి రేటులో గ్యాస్ రేటు ఎక్స్ట్రా .. తింటే తిను లేకపోతే పో ..! ఇదీ ప్రస్తుతం హోటళ్లలో, టిఫిన్ సెంటర్లలో పరిస్థితి..! మెనూలో 70 శాతం తగ్గిస్తున్నారట పెరిగిన ధరలు అధికారుల ఆదేశాలతో గ్యాస్ ఏజెన్సీలు వాణిజ్య సిలిండర్లను సంక్షేమ వసతి గృహాలు, ఆసుపత్రులకు మాత్రమే కేటాయిస్తున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లు, మెస్‌లలో రోజుకు సగటున ఐదారు వాణిజ్య సిలిండర్లు వినియోగిస్తారు. వారం రోజులుగా వీటి సరఫరా నిలిపివేయడంతో కొందరు బయట కట్టెల పొయ్యిపై వంట చేయించి హోటళ్లకు తెచ్చి విక్రయిస్తున్నారు. కొందరు హోటళ్లను మూయలేక బయట గృహ అవసరాల సిలిండర్‌ను రూ.2 వేలకు కొంటున్నారు. ఇప్పటికే అల్పాహారం, కూరలు, భోజనం ధరలు రూ.పది నుంచి రూ.20 వరకు పెరిగాయి. పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం తీర ప్రాంతాల్లో ఉండే హోటళ్లు, రిసార్టులు, రెసార్టెంట్లు గ్యాస్ కొరత ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే పర్యాటకులకు వడ్డించే మెనూలో వంటకాలకు కోత పడింది. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకులు రుచులకు దూరమవుతున్నారు. పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వచ్చే పర్యాటకుల సంఖ్య తగ్గిపోతోంది. పూలు, పండ్లు, కూరగాయలు, పాలు ఒకటేమిటీ తాగేదాని నుండి తినేదానివరకు ప్రతీ వస్తువు రేటూ పెరిగింది.. ముఖ్యంగా ఉగాది, రంజాన్ పండుగల వేళ డ ఈ గ్యాస్ బండ ప్రజలపై గుదిబండగా మారింది..!

# 'క్షయ' రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్. జీవనరాణి**

**విజయనగరంకోట : పల్లె వెలుగు**

జిల్లాలో క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా విజయనగరాన్ని 'టీబీ రహిత జిల్లా'గా తీర్చిదిద్దాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. జీవన రాణి పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' 100 రోజుల ప్రత్యేక కార్యక్రమ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో క్షయ నిర్మూలనకు రూపొందించిన వంద రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో మూడు దశల్లో అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా హై-రిస్క్ గ్రామాలు, జన సమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వ్యాధి సోకే ప్రమాదం ఉన్న వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి స్క్రీనింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ ఒక హై-రిస్క్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలోని అన్ని ప్రాంతాలను కవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరీక్షలు చేయించుకున్న ప్రతి వ్యక్తి వివరాలను తప్పనిసరిగా 'నిక్షరు' పోర్టల్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. క్షయ నివారణలో భాగంగా ఈ ఏడాది అద్భుతమైన సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణాధికారిణి డాక్టర్ కె.రాణి, అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ సూర్యనారాయణ, జిల్లా రోగనిరోధక అధికారిణి డాక్టర్ అచ్యుత కుమారి, పిఓ ఎన్‌సిడి డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ పీడీ బాలమణి ఆరోగ్య శాఖ సిబ్బంది



పాల్గొన్నారు.ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలోని అన్ని ప్రాంతాలను కవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరీక్షలు చేయించుకున్న ప్రతి వ్యక్తి వివరాలను తప్పనిసరిగా 'నిక్షరు' పోర్టల్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. క్షయ నివారణలో భాగంగా ఈ ఏడాది అద్భుతమైన సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణాధికారిణి డాక్టర్ కె.రాణి, అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ సూర్యనారాయణ, జిల్లా రోగనిరోధక అధికారిణి డాక్టర్ అచ్యుత కుమారి, పిఓ ఎన్‌సిడి డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ పీడీ బాలమణి ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



సామర్లకోట మండలంలోని వికె.రాయపురంలో రైతన్నా మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎఒ వంగపండు మురళీధర్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్, ఎఎంసి ఛైర్‌పర్సన్ అందుగుల మణికుమారి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె వెంకటేష్, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, నాయకులు తోటకూర శ్రీనివాసు, అడబాల కుమారస్వామి, సొసైటీ ఛైర్మన్ కుర్ర నారాయణస్వామి, సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావు, ఎంపిటిసి కోట శివరామకృష్ణ, నీటి సంఘాల కమిటీ ఛైర్మన్ కొప్పిశెట్టి రాజ, నీటి సంఘం అధ్యక్షుడు మసిముక్కల వెంకటప్రసాద్, రైతులు పాల్గొన్నారు. పెద్దాపురం మండలంలోని చంద్రమాంపల్లిలో వ్యవసాయ శాఖ, ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె.సంజరుకుమార్ రైతన్నా మీ కోసం కార్యక్రమానికి సంబంధించిన లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ రేలంగి వెంకట్రావు, టిడిపి గ్రామ అధ్యక్షులు రేలంగి బుజ్జి, నీటి సంఘం అధ్యక్షులు రాసంశెట్టి సత్యనారాయణ, విఎఎ, విఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ రిలే నిరాహార దీక్ష

**పల్లె వెలుగు**



యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని పలు నియోజకవర్గ కేంద్రాల్లో రణభేరి పేరుతో మంగళవారం రిలే నిరహార దీక్షలు జరిగాయి. జిల్లాలోని జగ్గంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గ కేంద్రాల్లోనూ రెవెన్యూ కార్యాలయాల వద్ద దీక్షలు చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను తహశీల్దార్లకు అందజేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగ్గంపేట మండల రెవెన్యూ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు రిలే నిరహారదీక్షా కార్యక్రమం జరిగింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పివి. సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవి.సాయిరాం దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పిఆర్‌సి గడువు ముగిసి 32 నెలలు గడుస్తున్న నేటికి 12వ పిఆర్‌సిని వేయకపోవడం దారుణమన్నారు. వెంటనే పిఆర్‌సిని వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్ష కార్యక్రమం జరిగింది. ఈ దీక్షను ఎంఇఒ వి.రాజబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వి.వి.రమణ, తోట సీతారామయ్య, జట్ల సోమరాజు, జిల్లా కుటుంబ సంక్షేమం ఆర్.రామలింగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల దీక్షకు సిఐటియు నాయకులు రొంగల ఈశ్వరరావు, ఎపిఎన్‌జిఒ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.సత్యనారాయణ మద్దతు తెలిపారు. జిల్లా కార్యదర్శులు వి.వి.రమణ, తోట సీతారామయ్య, జట్ల సోమరాజు, జిల్లా కుటుంబ సంక్షేమం ఆర్.రామలింగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, శంఖవరం, ఏలేశ్వరం, రౌతులపూడి మండలాల యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెద్దాపురం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షల కార్యక్రమం జిరగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.గోవిందరాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి.ప్రభాకర్ వర్మ, పి.గిరిధర గోపాలరావు, ఎంఎస్‌సి.మూర్తి, ఎస్ఎస్ఆర్‌కె.ప్రసాద్, బి.అశోక్, వై.నాగేశ్వరరావు, ఎస్.సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు. పిఠాపురం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రిలే నిరహారదీక్ష చేశారు. ఈ దీక్షలను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సీతారామరాజు, జిల్లా ట్రెజరర్ గణేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి నూతన పిఆర్‌సిని వేయడంలో కూటమి ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కొండలా పేరుకుపోయిన రూ.30 వేల కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లించడానికి రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు జెఎసి ఛైర్మన్ ఎ.శ్రీకృష్ణ, జనరల్ సెక్రటరీ పల్లా సురేష్‌కుమార్, ట్రెజరర్ ఎం.సాయికుమార్, ఎం.రమేష్, సిఐటియు మండల కన్వీనర్ కుంచె చిన్న మద్దతు తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎంవి.సత్యనారాయణ,షేక్ రెహ్మానబీ, మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్కెట్ నిర్మాణానికి 15 లక్షలు రూపాయలు మంజూరు







నందవరం పల్లె వెలుగు మార్చి 23

నందవరం లోని బిజెపి కార్యలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ తో సమావేసం ఏర్పాటుచేసిన నాబార్డ్ అదికారులు. ఈ నెల 10 వ తారికున ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన " స్థలం ఉన్నా మార్కెట్ లేదు " అనే శీర్షిక ఆధారంగా నాబార్డు అదికారులు గతంలోనే బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ తో చరవాణిలో మాట్లాడి విషయం తెలుసుకుని ఆయన ఆహ్వానం మేరకు మండలకేంద్రంలోని బిజెపి కార్యలయంలో నాబార్డు అదికారులు సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా నాబార్డు కు సంబందించిన ప్రతినిధి దామోదర రెడ్డిగారు మాట్లాడుచూ పూర్తిగా బిజెపి కేంద్రప్రభుత్వం అధీనంలో పనిచేస్తున్న నాబర్డ్ సంస్థ మార్కెట్ నిర్మాణానికి 15 లక్షలు నిదులు కేటాయిస్తుందని, గ్రామపంచాయతి ఒకలక్ష డెబ్బై వేలరూపాయలు భరించవలసి వస్తుందని అలాగే కనీసం 20 సెంట్ల స్థలం కూడా గ్రామపంచాయతి ఇవ్వవలసివస్తుందని తెలిపారు.ఈ మర్కెట్ ను నాబార్డు సంస్థ కట్టించి అందులొ ఒకచిన్న కార్యాలయాన్ని మరియు ప్రజలకు వాష్రూమ్ లను కూడ ఏర్పాటుచేసి గ్రామపంచాయతికు అలాట్మెంట్ చేస్తుందని వివరించారు.అలాగే దేశంలొ అన్నిరాష్ట్రాలలో గ్రామాల అభివృద్ది పనులకు నాబార్డు సంస్థ ద్వారా పూర్తిగా నూరుశాతం బిజెపి కేంద్రప్రభుత్వం నిదులను ఇస్తుందని రాష్ట్రప్రభుత్వాలు ఈ కార్యక్రమాలకు నాబార్డుకు నిధులు కేటాయించడంలో భాగస్వామ్యం వహించవని తెలియచేశారు.అనంతరం గురురాజ్ దేశాయ్ స్థానిక ఎంపీడీఓ తొ చరవాణిలో మాట్లాడి గ్రామపంచాయతి ఆవరణంలో 20 సెంట్ల స్థలాన్ని మార్కెట్ కోసం కేటాయించాలని కోరారు, అందుకు ఎంపీడీఓ సానుకూలంగా స్పందించి నాబార్డు అధికారులసమక్షంలో కొలతలు కూడా తీసుకొవడం జరిగింది. ఈ మార్కెట్ నిర్మాణానికి నిదులు విడుదల చెయ్యడానికి జిల్లా నాబార్డ్ అదికారులు ముంబయిలోని నాబార్డు కేంద్రకార్యాలయానికి త్వరలొనే ప్రతిపాదనలు పంపుతామని అలాగే నిదులు విడుదల కావడానికి కనీసం రెండు నెలలు సమయం పట్టవచ్చని దామోదర రెడ్డి తెలియచేశారు.మార్కెట్ నిర్మాణం జరిగిన తరువాత మార్కెట్ ఎలావుంటుందనే నమూనాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ కేవలం నందవరంలొనే కాకుండగా నాగాలదిన్నె, హలహర్వి మరియు మిగతా మేజర్ గ్రామపంచాయితీ పరిధిలో కూడా నాబార్డు సంస్థ తరపున స్థానిక మర్కెట్ కొరకు నిదులు కేటాయించాలని అందుకు కేంద్ర బిజెపి నాయకులతొ కూడా మాట్లాడి వారి సహాయంకూడా తీసుకుని మండలంలో నాబార్డ్ సహాయంతో గ్రామ అభివృద్ది పనులు చెయ్యడానికి కృషిచేస్తానని తెలిపారు.అలాగే మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ది పనులు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాబార్డు అదికారులు, బిజెపి నాయకులు మరియు వివిద గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి నేత ఆర్కే రోజా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి విజయలక్ష్మి

నారాభువనేశ్వరి అమ్మను నోటికి వచ్చినట్టు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 24

ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ జయనాగేశ్వర్ రెడ్డి కి ఆదేశాల మేరకు పట్టణ కమిటీ సూచన మేరకు పట్టణ కోశాధికారి విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఆర్ కే రోజా నారా భువనేశ్వరి హెరిటేజ్ లో కూర్చొని పాలు వెతుకుతున్నారా అన్న వ్యాఖ్యలకు తీవ్రంగా మండిపడ్డారు. మా పార్టీని మా నాయకులను విమర్శించే స్థాయిని నీకు లేదని సొంత తమ్ముని పక్కనపెట్టి రెండుసార్లు నీకు టికెట్ ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టింది మా అధినేత చంద్రబాబు అని తెలుసుకుని మాట్లాడలని హితువు పలికారు. మహిళలను గౌరవించటం మీ పార్టీ పుట్టుకతోనే లేదని అని అందుకే తల్లీ చెల్లి నీ వీధి పాలు చేశారు అని ఆమె ఎద్దేవ చేశారు. నీ సొంత నియోజకవర్గంలో దళిత మహిళ భువనేశ్వరి దగ్గర మున్సిపల్ చైర్మన్ పదవి ఇప్పిస్తానని నలభైలక్షలు తీసుకున్నట్టు, పవిత్రమైన శ్రీవారి దర్శన టికెట్లను అమ్ముకొని, ఆడుదాం ఆంధ్ర అంటూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో కలిసి లెక్కలు బొక్కేసి విటన్నిటి పై ఆరోపణలు ఎదుర్కొంటున్న నీవు మా భువనమ్మపై నోటికి వచ్చినట్టు మాట్లాడతావా అంటూ ఆమె తీవ్రంగా హెచ్చరించారు. ఐదేళ్లలో ఎప్పుడు ఉగాది పండుగకు సతీ సమేతంగా శు భాకాంక్షలు చెప్పని జగనన్న ఈ సంవత్సరం ఎందుకు చెప్పినట్టు అని ఆమె ప్రశ్నించారు. ప్రదక్షిణలు చేయమంటే చేయనని భారతి విరమించుకోవడం హిందువుల సాంప్రదాయాలను ఇంకా ఎంతకాలం అవమానపరుస్తారో ఆర్కే రోజా దీనిపై స్పందించాలని ఆమె మండిపడ్డారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మిమ్మల్ని మీ పార్టీని ప్రజలు పాతాళంలో తొక్కుతారని ఆమె హెచ్చరించారు.

# 12వ పి ఆర్ సి కమిషన్ చైర్మన్ ను నియమించాలి




యుటిఎఫ్ రణభేరి 3.0 పిలుపు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 24

12వ పిఆర్సి కమిషనర్ ను వెంటనే నియమించాలని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ దావీద్,యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర సహాధ్యక్షులు నాగమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు పూర్వపు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మిగనూరు తాలూకా కేంద్రంలోని సోమప్ప సర్కిల్ నందు ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు దావీదు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర సహాధ్యక్షులు నాగమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు పూర్వపు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామాంజనేయులు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బకాయి పడ్డ నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షులు గోవిందు మద్దతు ఇచ్చి వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. అలాగే మేమో నెంబర్ 57 ప్రకారం 2003 కంటే ముందు విధుల్లో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని వారు కోరారు. అలాగే హెల్త్ స్కీన్ లో ఉన్న లోపాలను సవరించాలని వారు కోరారు. ఈ దీక్ష శిబిరంలో ప్రసాద్, సుధాకర్, రాజు, నరసింహ, భాస్కర్, కేశన్న ,రాజన్న, వెంకటరాముడు, గురుస్వామి, రవికుమార్,తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా కెవిపిఎస్ మద్దతు ఇచ్చింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక భాకాయి లను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులు న్యాయమైన డిమాండ్స్ కు కె వి పి ఎస్ మద్దతు తెలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, ఇందిరా, విజయ్ కుమార్ అల్లా ప్రకాష్ రామాంజనేయులు సుధాకర్ మల్లికార్జున రామ్మోహన్రావు నారాయణ, కె నాగరాజు, విజయ్ కుమార్ మాదన్న శాంతిరాజు సుజాత నాగ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్ష శిబిరానికి సుమారుగా 100 మంది ఉపాధ్యాయులు సంఘీభావం తెలియజేశారు.

# గ్యాస్ సంక్షోభంపై అసెంబ్లీ ముట్టడి



కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నిరసన తీవ్రతరం. గన్ పార్క్ వద్ద భారీ ఆందోళన. హోటళ్లు, చిరు వ్యాపారులపై ప్రభావం. ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్. రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరత సమస్యపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్ పార్క్ వద్ద గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, గ్యాస్ సంక్షోభంపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ వైపు ర్యాలీగా బయలుదేరారు. ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంలో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొన్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను దాచిపెడుతోందని ఆరోపించారు. కేటీఆర్ మాట్లాడుతూ, ఒకవైపు గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం చెబుతుంటే, మరోవైపు హోటళ్లు, చిరు వ్యాపారులకు సరఫరాను నిలిపివేయడం తీవ్ర అన్యాయం అని అన్నారు. గ్యాస్ అందక హోటల్ వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. కేటీఆర్ మాట్లాడుతూ, ఒకవైపు గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం చెబుతుంటే, మరోవైపు హోటళ్లు, చిరు వ్యాపారులకు సరఫరాను నిలిపివేయడం తీవ్ర అన్యాయం అని అన్నారు. గ్యాస్ అందక హోటల్ వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ కొరత ప్రభావం సాధారణ ప్రజలపై కూడా పడుతోందని కేటీఆర్ తెలిపారు. గృహ వినియోగదారులు కూడా సిలిండర్లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ధరలు పెరగడం, సరఫరా ఆలస్యం వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సరఫరా అంశంపై ప్రజలకు నిజాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సరఫరా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గ్యాస్ అందుబాటును పెంచాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్యాస్ సంక్షోభంపై స్పందించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కేటీఆర్ స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాను పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, వ్యాపారులు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# ఈ నెల 30న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నా జయప్రదం చేయండి

పల్లె వెలుగు మార్చి 24

జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 30న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎం.వి.ఎన్ భవన్లో జరిగిన ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పథకంగా మార్చి పేదల పొట్ట కొడుతుందని అన్నారు. ఉపాధి చట్టాన్ని విబిజీ రామ్ జీ బిల్లుగా మార్చి నిధుల్లో కోత పెడుతూ పేదలకు ఉపాధి లేకుండా చేస్తుందన్నారు. విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను తొలగించి లేబర్ కోడ్ ల ద్వారా వారి హక్కులను కొల్లగొడుతుందన్నారు. కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా వాళ్లతో వెట్టి చాకిరి చేయించుకోవడం కోసమే లేబర్ కోడెలను తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి బిల్లు రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని కి అధిక నిధులు కేటాయించి యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత కల్పించలేదన్నారు. పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఆర్ గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించి వాటికి బడ్జెట్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందన్నారు. రైతాంగానికి పెట్టుబడి కోసం వ్యవసాయం ప్రారంభ సీజన్లో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇవ్వడంలో జాప్యం చేసి ప్రకటించిన తర్వాత కూడా అందరికీ సక్రమంగా అందజేయడం లేదన్నారు. రాష్ట్రంలో రాజకీయాల పేరుతో అధికార ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com